అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :178 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 31 - డిసెంబర్ - 2025

## ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'కాండిడా ఆరిస్' ఫంగస్



చికిత్స అందించినా 50 శాతానికి పైగా మరణాలు

చర్మంపై ఎక్కువ కాలం ఉంటూ ఇతరులకు వ్యాప్తి

సాధారణ ల్యాబ్ పరీక్షల్లో గుర్తించడం కష్టం

ఢిల్లి : భారతీయ పరిశోధకుల నేతృత్వంలో జరిగిన ఓ తాజా అధ్యయనం ఆరోగ్య రంగంలో ఆందోళనకర విషయాలను వెల్లడించింది. డ్రగ్ రెసిస్టెంట్ (మందులకు లొంగని) ఫంగల్ జాతి 'కాండిడా ఆరిస్' ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందని, ఇది గతంలో కంటే ప్రాణాంతకంగా మారుతోందని హెచ్చరించింది. ఢిల్లీలోని వల్లభ్‌భాయ్ పటేల్ చెస్ట్ ఇన్‌స్టిట్యూట్, అమెరికాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈ ప్రమాదకరమైన మిగతా..2లో

## మే 4 నుంచి తెలంగాణ ఈఏపీసెట్



పలు ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

మే 4 నుంచి 11 వరకు టీజీ ఈఏపీసెట్ నిర్వహణ

జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో టీజీ ఈఏపీసెట్ నిర్వహణ

హైదరాబాద్: ఇంజినీరింగ్, ఫార్మా , అగ్రికల్చర్ సహా పలు కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్షల షెడ్యూల్?ని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. సోమవారం ఆయా పరీక్షలకు సంబంధించి కన్వీనర్లను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి తాజాగా పరీక్షల షెడ్యూల్ ని ప్రకటించింది. ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఈఏపీసెట్ పరీక్షను జేఎన్?టీయూ ఆధ్వర్యంలో మే 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మిగతా..2లో

## సంక్రాంతి ముంగిట హైదరాబాద్ విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు



- హైవేపై సంక్రాంతి ట్రాఫిక్ నివారణకు ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష
- జనవరి 8 నుంచి హైదరాబాద్ విజయవాడ మార్గంలో భారీ రద్దీ అంచనా
- పండుగ వేళ హైవే లేన్‌లు మూసివేసే పనులు నిలిపివేయాలని ఆదేశం
- కీలక జంక్షన్లలో భారీగా ట్రాఫిక్ పోలీసుల మోహరింపు

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను
# నియమించిన కేసీఆర్

- అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని
- శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు
- అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరఫున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా మిగతా..2లో

## దొంగచేతికి తాళాలు ఇచ్చినట్లు
# రేవంత్ రెడ్డి తీరు..

- నల్లమలసాగర్ అక్రమ నిర్మాణానికి సూత్రధారి చంద్రబాబు అయితే పాత్ర దారి రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- తెలంగాణ జలదోపిడియేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.



హైదరాబాద్: : ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల, నల్లమలసాగర్ ఏ ప్రాజెక్టైనా అందులో జరిగేది తెలంగాణ జలదోపిడియేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. గోదావరి బనకచర్లతో జల దోపిడికి ప్రయత్నం చేసిన ఏపీ తన నష్టాన్ని తగ్గించడం కోసం బనకచర్ల నుంచి నల్లమల సాగర్‌కు మార్చుకుందని ఆరోపించారు. ఇవాళ తెలంగాణ భవన్?లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. నల్లమలసాగర్ అక్రమ నిర్మాణానికి సూత్రధారి చంద్రబాబు,

## ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం



- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి పట్లనరేంద్ర మోదీ తీవ్ర విచారం
- ఎక్స్‌లో పోస్ట్ పెట్టిన భారత ప్రధాని

ఢిల్లి : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్?పీ చీఫ్ ఖలీదా జియా మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఖలీదా జియా మరణంపై విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు'
# అమిత్ షా పర్యటనపై మమతా కౌంటర్

బంగ్లాదేశ్- భారత్ సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్‌లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందన్న మమతా



ఢిల్లి : బంగాల్? పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. బీజేపీ నేతలను మహాభారతంలోని దుర్యోధన, దుశ్శాసన లాంటి పౌరాణిక పాత్రలతో పోల్చారు. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె ఏర్పాటు చేయడానికి తృణమూల్ ప్రభుత్వం భూమి ఇవ్వడం లేదన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను తిప్పికొట్టారు. సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్?లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. బంకురా జిల్లాలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ, అమిత్ షా నిప్పులు చెరిగారు. "శ"శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బంగాల్?కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుశాసన, దుర్యోధనలు ఇద్దరు కనిపిస్తారు. ఈరోజు వచ్చి మమతా బెనర్జీ భూమి ఇవ్వట్లేదని వారు చెబుతున్నారు. మరి పెట్రాపోల్?, అండాల్?కు భూమిని ఎవరు ఇచ్చారు? 14 ఏళ్ల క్రితం ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి గుర్తు చేసుకోండి. ఈ సమయంలో బంకురాలో ఎంతో అభివృద్ధి జరిగింది. నీటి ఎద్దడిని అధిగమించాం. ఇంకా కేవలం బంగాల్? నుంచే ఆక్రమణదారులు వస్తున్నారని అన్నారు. మరి అదే నిజమైతే మిగతా..2లో

## ఎన్నికల్లో లబ్ధికి బంగ్లాదేశీయుల చొరబాట్లకు మమత సహకరిస్తున్నారు

- 2026లో బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం: అమిత్‌షా
- రాజకీయ హింసలో వామపక్షాలను టీఎంసీ మించిపోయింది



ఢిల్లి : బంగాల్‌లో మూడింట రెండొంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా అన్నారు. బంగాల్ ప్రజలు టీఎంసీ సహా కాంగ్రెస్?, లెఫ్ట్ పార్టీలకు బంగాల్ ప్రజలు అవకాశం ఇచ్చారని, ఈసారి బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న అమిత్? షా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "2014 ఎన్నికల్లో మాకు 17శాతం ఓట్లు, రెండు సీట్లు వచ్చాయి. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో మాకు 10శాతం ఓట్లు, కేవలం మూడు అసెంబ్లీ స్థానాల్లో గెలిచాం. అదే 2019 లోక్?సభ ఎన్నికలకు వచ్చేసరికి మిగతా..2లో

## దుర్గం చెరువు కబ్జా ఎలా జరిగిందో శాటిలైట్ చిత్రాలు విడుదల చేసిన హైడ్రా



దుర్గం చెరువు ఆక్రమణలకు అడ్డం పడుతున్న

హైడ్రా విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు

ఇనార్బిట్ మాల్ వైపు కబ్జా కోరల్లో చిక్కుకున్న

5 ఎకరాల స్థలం స్వాధీనం

మట్టితో పూడ్చి పార్కింగ్ పేరుతో

నెలకు రూ.50 లక్షల దందా చేసిన వైనం

## ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్



- రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్న విరూపాక్షి
- విరూపాక్షికి ఫోన్ చేసి పరామర్శించిన జగన్
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వైసీపీ అధినేత

## రోడ్లపై చెత్త, గుంతా రెండూ
# కనిపించొద్దు..

రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం.

రోడ్లపై చెత్త, గుంతా రెండూ కనిపించొద్దు.. రేవంత్ కీలక ఆదేశాలు



వివరాలు 2లో..

హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్-అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియా లో ప్రణాళి కాబద్ధమైన అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. కోర్-అర్బన్ రీజియన్‌ను మొత్తంగా ప్రక్షాళన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అను గుణంగా వచ్చే ఐదేళ్లకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని హైదరాబాద్ నగర జోనల్ కమిషనర్లను ఆదేశించారు. నగరాన్ని వివిధ జోన్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో కొత్తగా నియమితులైన జోనల్ కమిషనర్లతో ముఖ్యమంత్రి ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ల కు

## కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం
# తుది నోటిఫికేషన్

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది.
- ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.



అక్షర విజేత



## మొదటి పేజి తరువాయి

# బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు' అమిత్ షా పర్యటనపై మమతా కౌంటర్

"ఏఐ ఆధారంగా చేస్తున్న ఎస్?ఐఆర్? ప్రక్రియ ఒక పెద్ద మోసం. ఓటర్? జాబితాలో నుంచి నిజమైన ఒక్క ఓటర్?ను తొలగించినా ఎన్నికల సంఘాన్ని ముట్టడిస్తాం. ఎస్?ఐఆర్? వల్ల బంగాల్?లో సుమారు 60మందికి పైగా మరణించారు. పత్రాలు వెరిఫికేషన్? పేరిట వృద్ధులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఇలాంటి వేధింపులను బంగాల్ ప్రజలు సహించరు. బంగాల్?లో అధికారంలో వచ్చేందుకు బీజేపీని ప్రజలు అనుమతించరు. ఎన్నికల సమయంలో వారు బంగారు బంగాల్? చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇతర రాష్ట్రాల్లో బంగాలీ మాట్లాడుతుంటే దాడులు చేస్తున్నారు." అని మమతా బెనర్జీ ఆరోపించారు. 14 సంవత్సరాలుగా భయానికి, అవినీతికి పశ్చిమ బెంగాల్ గుర్తింపుగా మారిందన్న అమిత్‌షా వ్యాఖ్యలను మమతా తప్పుబట్టారు. 14 ఏళ్లలో బంగాల్‌లో నీటి సంక్షోభాన్ని పరిష్కారం చూపడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. 2026 ఎన్నికల్లో గెలిచి బంగాల్?లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై అధికార టీఎంసీ తీవ్రంగా మండిపడింది. మూడింట రెండొంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తామని నిరాధార ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కనీసం 50 సీట్ల మార్కును సైతం దాటదని టీఎంసీ సీనియర్ నేత బ్రత్య బసు జోస్యం చెప్పారు. షా పర్యటకుడిలా బంగాల్?కు వస్తూనే ఉంటారని, ఇలాంటి పర్యటనల వల్ల ఎలాంటి లాభం లేదని తెలిపారు. అంతకుముందు కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించిన షా, మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని దుయ్యబట్టారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అభిప్రాయపడ్డారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని, అక్రమ వలసదారులను బంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

# ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'కాండిడా ఆరిస్' ఫంగస్

ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మందిపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధకులు తెలిపారు. దీని తీవ్రత ఎంతలా ఉందంటే.. యాంటీ ఫంగల్ చికిత్స అందించినప్పటికీ మరణాల రేటు 50 శాతానికి పైగా ఉంటోందని పేర్కొన్నారు. ఇది బహుళ ఔషధాలను తట్టుకునే శక్తిని కలిగి ఉండటం వైద్యులను కలవరపెడుతోంది. కాండిడా ఆరిస్ మానవ చర్మంపై ఎక్కువ కాలం జీవించి ఉండగలదని, అక్కడి నుంచి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందని నిపుణులు వివరించారు. ఇది ఈస్ట్ నుంచి ఫిలమెంట్‌గా రూపం మార్చుకోవడం, కణాల సమూహాలను ఏర్పరచుకోవడం వంటి కణ స్థాయి వ్యూహాలతో మనుగడ సాగిస్తోందని 'మైక్రోబయాలజీ అండ్ మాలిక్యులర్ బయాలజీ రివ్యూస్' జర్నల్‌లో ప్రచురితమైన నివేదిక పేర్కొంది. చర్మంపై, అలాగే నిర్జీవ ప్రదేశాలపై కూడా ఇది గమ్ లాగా అతుక్కుపోతుందని తెలిపారు. దీనివల్ల ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి ఇతరులకు ఈ ఫంగస్ సులభంగా వ్యాపించే ముప్పు ఉందని హెచ్చరించారు. మరోవైపు, సాధారణ ల్యాబ్ పరీక్షల్లో ఈ ఫంగస్‌ను గుర్తించడం కష్టమని, తరచుగా దీనిని వేరే ఈస్ట్‌గా పొరబడే అవకాశం ఉందని, దీనివల్ల చికిత్స ఆలస్యమవుతోందని పరిశోధకులు వివరించారు. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కొత్త రకం యాంటీ ఫంగల్ మందులు, మెరుగైన వ్యాక్సిన్లు, అధునాతన డయాగ్నస్టిక్ పరీక్షలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.

# ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్

అమరావతి : కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని వైసీపీ అధినేత జగన్ సోమవారం నాడు పరామర్శించారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో విరూపాక్షి రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలో, ఆయనకు జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం తుది నోటిఫికేషన్

అమరావతి, డిసెంబరు 30 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను ఇవాళ(మంగళవారం) విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు రేపటి(బుధవారం) నుంచి అమల్లోకి రానున్నాయి. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చింది. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో కూటమి సర్కార్ చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్‌తో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

# మే 4 నుంచి తెలంగాణ ఈఏపీసెట్

4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు, మే 9వ తేదీ నుంచి 11 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. మే 12 వ తేదీన బీఈడీలో ప్రవేశాల కోసం ఎడ్?సెట్, మే 13, 14 తేదీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీఐసెట్ పరీక్షని షెడ్యూల్ చేస్తూ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఇక మే 15న బీఈ, బీటెక్, బీ ఫార్మా కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా వచ్చే వారి కోసం టీజీఈసెట్, మే 18న ఎల్ఎల్?బీ, ఎల్ఎల్ఎం కోర్సుల కోసం టీజీ లాసెట్, పీజీఎల్ సెట్ పరీక్షలు ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మా, ఎంఆర్క్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 28 నుంచి 31 వరకు పీజీ ఈసెట్, మే 31 నుంచి జూన్ 3వ తేదీ వరకు పీఈసెట్ పరీక్షలను నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది.

# అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# సంక్రాంతి ముంగిట హైదరాబాద్ విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతిపెద్ద పండుగైన సంక్రాంతి సమీపిస్తున్న వేళ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జనవరి 8వ తేదీ నుంచే హైవేలపై వాహన రద్దీ గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు సురక్షితంగా, సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో హైవేలపై మరమ్మతులు లేదా ఇతర కారణాలతో లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు అన్ని లేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు కీలకమైన ప్రాంతాల్లో, జంక్షన్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే, ప్రయాణికులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేలా సైన్ బోర్డులు, రాత్రి వేళల్లో కనిపించేలా హై విజిబిలిటీ బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా, వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# దుర్గం చెరువు కబ్జా ఎలా జరిగిందో శాటిలైట్ చిత్రాలు విడుదల చేసిన హైడ్రా

ఢిల్లీ : చారిత్రక దుర్గం చెరువును కబ్జాదారులు ఎలా కబళించారో కళ్లకు కట్టే సాక్ష్యాలను హైడ్రా బయటపెట్టింది. ఒకప్పుడు 160 ఎకరాల విస్తీర్ణంతో అలరారిన ఈ చెరువు, నేడు 116 ఎకరాలకు ఎలా కుంచించుకుపోయిందో వివరిస్తూ 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్' (%చీ=ాజ%) సహకారంతో శాటిలైట్ చిత్రాలను విడుదల చేసింది. దశాబ్దాలుగా సాగిన ఈ ఆక్రమణల పర్వాన్ని ఈ చిత్రాలు స్పష్టంగా బట్టబయలు చేస్తున్నాయి. గోల్కొండ కోట నివాసులకు దాహార్తిని తీర్చిన ఈ 'సీక్రెట్ లేక్'.. నేడు కబ్జాల చెరలో చిక్కుకుంది. హైడ్రా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 1976 నాటికే దుర్గం చెరువులో 29 ఎకరాలు కబ్జాకు గురై 131.66 ఎకరాలకు తగ్గింది. ఆ తర్వాత 1995 వరకు సురక్షితంగా ఉన్నప్పటికీ, 1995 నుంచి 2000 మధ్య మరో 10 ఎకరాలు అన్యాక్రాంతమై 121 ఎకరాలకు పడిపోయింది. 2000 సంవత్సరం నుంచి నేటి వరకు మరో 5 ఎకరాలు కబ్జా కోరల్లోకి వెళ్లినట్లు శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

# రోడ్లపై చెత్త, గుంతా రెండూ కనిపించొద్దు..

## మొదటి పేజి తరువాయి

మహిళల భద్రత బాలల సంరక్షణపై ఒక నిమిషం చలనచిత్రోత్సవం

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి..

"రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. హైదరాబాద్ నగర పరిపాలన పట్టాలెక్కించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రధానంగా నగరంలో చెత్త నిర్వహణ అత్యంత సంక్లిష్టమైన సమస్య. ఈ సమస్యపై జోనల్ కమిషనర్లు తమ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చెత్త నిర్వహణతో పాటు జోన్ల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదే. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిందే. నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దశల వారీగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

మహిళలపై పెరిగిన దాడులు.. 509 మంది మావోయిస్టులు లొంగుబాటు.. రాష్ట్ర పోలీస్ శాఖ వార్షిక వివరాలు ఇవే

ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు..

నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు. అలాగే రోడ్లపై గుంతలు కనిపించొద్దు. ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలి. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వీలయినంత తొందరగా స్పందించాలి. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టాలి. కోర్-అర్బన్ ఏరియాలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకురావాలని నిర్ణయించాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నాం.

తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

ప్రజలకు ముఖ్యంగా జనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీ విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరక్కుండా, ఇబ్బందులు కలగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లతో అనుసంధానం ఉండేలా కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి. హైడ్రా జీహెచ్ఎంసీ , వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలి. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. కోర్ అర్బన్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారు. అందరూ కలిసి పనిచేస్తేనే నగర భవిష్యత్తు బాగుంటుంది.." అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం

## మొదటి పేజి తరువాయి

ఖలీదా జియా లేనిలోటును ధైర్యంతో అధిగమించే శక్తిసామర్థ్యాలను ఆమె కుటుంబానికి ఇవ్వాలని ఎక్స్ వేదికగా ప్రధాని దేవున్ని ప్రార్థించారు. బంగ్లా తొలి మహిళా ప్రధాని తన మాతృభూమి అభివృద్ధి కోసం, భారత్- బంగ్లా మధ్య సంబంధాల కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2015లో ఖలీదా జియాను కలిసిన నాటి ఫొటోలను మోదీ ట్వీట్?కు జత చేశారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఖలీదా జియా మృతిపై విచారం వ్యక్తం చేశారు. "ఖలీదా జియా మృతి చెందారని తెలిసి నేను చాలా బాధపడ్డాను. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలందరికీ మా ప్రగాఢ సానుభూతి. ఈ నష్టాన్ని భరించే శక్తిని దేవుడు ఆమె కుటుంబానికి ప్రసాదించాలని కోరుకుంటున్నా. బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆ దేశ అభివృద్ధికి, రెండు దేశాల సంబంధాల బలోపేతానికి ఆమె చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. 2015లో ఢాకాలో ఆమెతో జరిగిన ఆత్మీయ సమావేశం ఇప్పటికీ గుర్తుంది. ఆమె దూరదృష్టి, వారసత్వం రెండు దేశాల సంబంధాలకు భవిష్యత్తులో కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిస్తున్నాం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి"

- ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్

పాకిస్థాన్, చైనా సంతాపం

బేగం ఖలేదా జియా మృతిపై పాకిస్థాన్, చైనా దేశాలు సైతం తీవ్ర సంతాపం ప్రకటించాయి. బంగ్లాదేశ్ ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఆమె కీలక పాత్ర పోషించారని, ఆమె రాజకీయ లెగసీ చిరస్థాయిగా నిలిచిపోతుందని ఇరు దేశాధినేతలు కొనియాడారు. ఖలేదా జియా జీవితం మొత్తం బంగ్లాదేశ్‌కు అంకితం చేశారని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఆమెను పాకిస్తాన్‌కు అంకితభావం గల స్నేహితురాలిగా ఆయన అభివర్ణించారు. చైనా ప్రభుత్వం కూడా ఖలేదా జియా మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. చైనా బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేయడంలో ఆమె పాత్ర కీలకమని ప్రశంసించింది. ఖలేదా జియా కుమారుడు, బీఎన్?పీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారిక్ రెహమాన్?కు బంగ్లాదేశ్‌లోని చైనా రాయబారి యావో వెన్ సంతాప లేఖను అందజేశారు. బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రలో ఆమెది కీలకమైన అధ్యాయంగా చెప్పుకొచ్చారు. చైనా ప్రధాని లి చియాంగ్, విదేశాంగ మంత్రి వాంగ్ యీ కూడా బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ ముహమ్మద్ యూనస్, విదేశాంగ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహీద్ హుస్సేన్లకు విడివిడిగా సంతాప సందేశాలు పంపినట్లు చైనా రాయబారి తెలిపారు.



బంగ్లాదేశ్ రాజకీయాలకు తీరని నష్టం: షేక్ హసీనా

బంగ్లాదేశ్ బహిష్కృత నేత, మాజీ ప్రధాని, అవామీ లీగ్ అగ్రనేత షేక్ హసీనా తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి ఖలేదా జియా మృతిపై స్పందించారు. ప్రస్తుతం భారత్?లో తలదాచుకున్న హసీనా, అవామీ లీగ్ అధికారిక ఎక్స్ ఖాతాలో సంతాప సందేశాన్ని రాసుకొచ్చారు. 'బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానిగా, ప్రజాస్వామ్య స్థాపన కోసం సాగిన పోరాటంలో ఖలేదా జియా సేవలు విశేషమైనవి. అవి ఎప్పటికీ గుర్తుండిపోతాయి' అని హసీనా పేర్కొన్నారు. ఆమె చనిపోవడం బంగ్లాదేశ్ రాజకీయాలకు, బీఎన్?పీకి తీరని నష్టంగా అభివర్ణించారు. ఖలేదా జియా కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఆమె కుమారుడు తారిక్ రెహమాన్?, పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆమె సానుభూతి తెలిపారు. ఈ కఠిన సమయంలో అల్లాహ్ వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ప్రార్థించారు.

# ఎన్నికల్లో లబ్ధికి బంగ్లాదేశీయుల చొరబాట్లకు మమత సహకరిస్తున్నారు

## మొదటి పేజి తరువాయి

మాకు 41శాతం ఓట్లు, 18 సీట్లు వచ్చాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 38శాతం ఓట్లతో 77 స్థానాల్లో గెలిచాం. ఇది చాలా ఎక్కువ తేడా. కేవలం మూడు స్థానాలు గెలిచిన పార్టీ ఐదేళ్లలో ఏకంగా 77 సీట్లలో విజయం సాధించింది. కాంగ్రెస్? పుట్టిన బంగాల్?లోనే ఆ పార్టీని జీరోకు తీసుకువచ్చాం. 34 ఏళ్ల పాటు పాలించిన కమ్యూనిస్ట్? కూటమి కనీసం ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. మేము ప్రధాన ప్రతిపక్షంగా అవతరించాం. ఇక 2026 ఎన్నికల్లో తప్పకుండా బీజేపీ భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది."

### అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

రాజకీయ హింసలో వామపక్షాలను టీఎంసీ మించిపోయిందని అమిత్ షా ఆరోపించారు. బంగాల్ ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని, పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలివెళ్తున్నాయని విమర్శించారు. "మందిర్-మసీద్? రాజకీయాలు ఎవరు చేస్తున్నారు. టీఎంసీ పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, నేతలే ఇలా చేస్తున్నారు. ఎన్నికల సమయంలో బాబ్రీ మసీద్?ను నిర్మించడం సరైందో కాదో బంగాల్? ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలి. నిరుద్యోగం, అవినీతి, మహిళ భద్రత లాంటి ఎన్నో సమస్యలు రాష్ట్రంలో ఉన్నాయి. వీటన్నింటి నుంచి టీఎంసీ తప్పించుకునేందుకు అవకాశం లేదు. ఈశాన్య సరిహద్దుల నుంచి వస్తున్న ఆక్రమణదారులను బీజేపీ అడ్డుకుంటుంది. అధికారంలోకి వచ్చాక బంగాల్‌కు పూర్వవైభవం తీసుకువస్తాం. బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి బంగాల్ ప్రభుత్వం భూమిని ఇవ్వడం లేదు. అందుకే కంచె నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోతున్నాం. ఎన్నికల్లో



లబ్ధిపొందేందుకు బంగ్లాదేశీయుల చొరబాట్లకు మమత సహకరిస్తున్నారు. బంగాల్ ప్రజలు చొరబాట్లపై ఆందోళనగా ఉన్నారు. అధికారంలోకి వచ్చాక చొరబాటుదారులను తరిమికొడతాం" అని అమిత్ షా అన్నారు. భారత్- బంగ్లాదేశ్? సరిహద్దుల్లో కంచ ఏర్పాటు విషయంపై మమతా బెనర్జీకి నేను 7లేఖలు రాశాను. గత ఆరేళ్లలో కేంద్ర హోం శాఖ కార్యదర్శికి మూడు సార్లు బంగాల్?కు వచ్చి రాష్ట్ర హోం శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. టీఎంసీ ప్రభుత్వాన్ని ఒకటే అడగుతున్నాను? కంచె ఏర్పాటు చేయడానికి భూమి ఇచ్చేందుకు మీకున్న భయం ఏంటి? ఈ అంశంపైనా మీకు బాధ్యత లేదా? లేదా ఆక్రమణదారులు రావడం మీకు కావాలా? ఇంకా ఈ ఆక్రమణదారులకు టీఎంసీ ప్రభుత్వం పత్రాలను అందిస్తోంది. మతువాలు భయపడాల్సిన అవసరం లేదు. శరణార్థులుగా బంగాల్?కు వచ్చిన వారందరూ భారత పౌరులు. మమతా బెనర్జీ సహా దేశంలో ఎవరూ మీకు హానీ తలపెట్టరు. ఇది బీజేపీ ప్రభుత్వం ప్రామిస్. బంగాల్? ప్రజలందరికీ ఒక విషయంపై హామీ ఇస్తున్నాను. ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ పథకాలన్నీ బీజేపీ ప్రభుత్వం వచ్చాకా కూడా కొనసాగుతాయి.

అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

భారత్- బంగ్లాదేశ్? సరిహద్దుల్లో కంచ ఏర్పాటు విషయంపై మమతా బెనర్జీకి నేను 7లేఖలు రాశాను. గత ఆరేళ్లలో కేంద్ర హోం శాఖ కార్యదర్శికి మూడు సార్లు బంగాల్?కు వచ్చి రాష్ట్ర హోం శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. టీఎంసీ ప్రభుత్వాన్ని ఒకటే అడగుతున్నాను? కంచె ఏర్పాటు చేయడానికి భూమి ఇచ్చేందుకు మీకున్న భయం ఏంటి? ఈ అంశంపైనా మీకు బాధ్యత లేదా? లేదా ఆక్రమణదారులు రావడం మీకు కావాలా? ఇంకా ఈ ఆక్రమణదారులకు టీఎంసీ ప్రభుత్వం పత్రాలను అందిస్తోంది. మతువాలు భయపడాల్సిన అవసరం లేదు. శరణార్థులుగా బంగాల్?కు వచ్చిన వారందరూ భారత పౌరులు. మమతా బెనర్జీ సహా దేశంలో ఎవరూ మీకు హానీ తలపెట్టరు. ఇది బీజేపీ ప్రభుత్వం ప్రామిస్. బంగాల్? ప్రజలందరికీ ఒక విషయంపై హామీ ఇస్తున్నాను. ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ పథకాలన్నీ బీజేపీ ప్రభుత్వం వచ్చాకా కూడా కొనసాగుతాయి. "దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయల అభివృద్ధి కోసం మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఒకవేళ మా ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తుంటే తమిళనాడు, తెలంగాణలో కూడా ఇలానే జరగాలి కదా? దేశంలోని ప్రతీ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయి. కానీ, కేవలం బంగాల్?లోనే ఎందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి? మెట్రో గాలిలో నడవదు. దానికోసం భూమి అవసరం. ఆక్రమణలు తొలగించి భూమిని ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకునే విధంగా వారి ఆలోచనలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లోని మెట్రోల్లో ఎందుకు ఎలాంటి సమస్యలు రావడం లేదు?" అని ప్రశ్నించారు.

# దొంగచేతికి తాళాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి తీరు..

## మొదటి పేజి తరువాయి

పాత్ర దారి రేవంత్ రెడ్డి అని, కత్తి చంద్రబాబుదైనా పొడిచేది మాత్రం రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి జల ద్రోహానికి పాల్పడుతున్నాడని ఆయన ముఖ్యమంత్రినా లేక చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నాడా? అని నిలదీశాడు.

### గ్రూప్ -1 పై జనవరి 22న హైకోర్టు తీర్పు


### చెప్పినా వినకుండా మీటింగ్‌కు వెళ్లారు

బనకచర్ల విషయంలో కేంద్రం ఏర్పాటు చేసిన సీఎంల సమావేశానికి వెళ్లొద్దని రేవంత్ రెడ్డికి సూచించామని ఆ సమావేశానికి వెళ్లనని చెప్పిన ముఖ్యమంత్రి మీటింగ్‌కు వెళ్లి సంతకం చేసి వచ్చారని హరీశ్?రావు ఆరోపించారు. అపెక్స్ మీటింగ్?కు కాకుండా వేరే ఏ రకమైన సమావేశానికి హాజరు కావొద్దని మేం ఆనాడు గట్టిగా హెచ్చరించినా వినిపించుకోలేదన్నారు. మేం నిలదీస్తే, నిలబెట్టి కడిగేస్తే బనకచర్ల మీటింగ్ ఎజెండాలోనే లేదని కనుక చర్చ జరిగే ప్రసక్తే లేదని డైలాగులు చెప్పారు. కానీ అక్కడ జరిగిందేమిటో ఎజెండా ఏమిటో మేం బయట పెట్టి బట్టబయలు చేశామన్నారు. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా బనకచర్లపై చర్చ జరిగిందని, బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సుసాధ్యం చేసేందుకు కమిటీ ఏర్పాటు అయ్యిందని మీడియా ముఖంగా చెప్పారన్నారు. బనకచర్ల ముప్పును ముందుగా పసిగట్టి రణభేరి మోగించిందే బీఆర్ఎస్ పార్టీ అని నేను ముల్లుకర్ర కాదు బల్లెం పెట్టి పొడిస్తే గాని ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర లేవలేదన్నారు. ఎన్నో ప్రెస్ మీట్లు పెట్టి, ఎప్పటికప్పుడు హెచ్చరించినా ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించకపోగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత డేట్లు వేసి లెటర్లు విడుదల చేశారని ఆరోపించారు.

దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా చెక్.. 5 ఎకరాల మేర కబ్జా.. శాటిలైట్ చిత్రాలు విడుదల

### ఆ ప్లాన్ వారికి ఎప్పుడో అర్థమైంది:

పేరుకు మాత్రమే ప్రాజెక్టు ఆపుతున్నాం అని ఏపీ ప్రకటించింది. కాని వాస్తవంలో అది ఆగలేదని పోలవరం నుంచి బనకచర్లలో కలపకుండా, పోలవరం నల్లమల సాగర్?కు లింకు చేశారన్నారు. గోదావరి నీళ్లు కృష్ణా ద్వారా తరలిస్తే, గోదావరి అవార్డు ప్రకారం, 45:21:14 తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు కృష్ణాలో నీటి వాటా ఇవ్వాల్సి ఉంటుంది. పోలవరం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఈ రూల్ వర్తిస్తుంది. ఈ విధంగా కూడా తెలంగాణకు నీటి వాటా దక్కకుండా ఉండేందుకు కృష్ణాలో కలుపకుండానే, పెన్నా బేసిన్?కు గోదావరి నీటిని తరలించే పెద్ద కుట్రకు రేవంత్ రెడ్డి తెరతీశాడని ఆరోపించారు. నిజానికి పోలవరం బనకచర్ల విషయంలో కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడో మేల్కొని కేంద్రానికి లేఖలు రాస్తే తెలంగాణ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర పోయిందన్నారు. తెలంగాణతో సహా ఏ రాష్ట్రానికి దక్కుండా చేసేందుకు గంపగుత్తగా నీళ్లు తరలించేందుకు పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఏపీ భారీ స్కెచ్ వేస్తే ఈ ప్లాన్ కర్ణాటక, మహారాష్ట్రకు అర్థం అయ్యింది కానీ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రం అర్థం కాలేదని ఆరోపించారు.




### అసెంబ్లీ, మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఖరారు

### ఏపీకి నమ్మిన బంటు రేవంత్ రెడ్డికి సలహాదారుడా?

ఢిల్లీ మీటింగ్?కు వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి చర్చే లేదు కమిటీ లేదన్న రేవంత్ రెడ్డి ఏపీ కమిటీ వేస్తే, రేవంత్ రెడ్డి కూడా కమిటీ వేశారని. కేంద్ర ప్రభుత్వానికి పేర్లు కూడా సూచించారని ధ్వజమెత్తారు. ఆ కమిటీని చంద్రబాబు వ్యక్తి ఆదిత్యానాథ్ దాస్?తో వేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోపిడీ దారుల ఏజెంటు, ఏపీకి నమ్మిన బంటు ఆదిత్యానాథ్ దాస్ ఇప్పుడు రేవంత్ రెడ్డికి సలహాదారుడు, తెలంగాణకు వెన్నుపోటు దారుడు ఘనత వహించిన ఈ ఆదిత్యానాథ్ దాస్ అని ధ్వజమెత్తారు. అడుగడుగునా తెలంగాణ ఆకాంక్షలకు, నీటి హక్కులకు అడ్డుపడ్డ సైంధవుడు ఎవరు? ఇదే ఆదిత్యానాథ్ దాస్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ నీళ్లు తెలంగాణకు దక్కకుండా ఎట్లా చేయవచ్చో ఆంధ్రా ప్రభుత్వానికి నేర్పించింది, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవడానికి ఏపీ ప్రభుత్వ పక్షాన అత్యంత శ్రద్ధగా 100కి పైగా లేఖలు సంధించిందెవరు? ఇదే ఘనత వహించిన ఆదిత్యానాథ్ దాస్ అని ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల పనులను ఏపీ వేగంగా పూర్తి చేసేందుకు తోడ్పాడు అందించింది ఇదే ఆదిత్యానాథ్ దాస్ అని ఏపీ ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో రాష్ట్ర విభజన చట్టానికి ట్రిబ్యునల్ అవార్డుకు వ్యతిరేకంగా పోలవరం విస్తరణ పనులు చేపట్టి, సామర్థ్యానికి మించి గోదావరి జలాలు పోలవరం బనకచర్ల, పోలవరం నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టులకు తెరవెనుక సూత్రధారి ఆయనే అని చంద్రబాబు ఆదేశాలతోనే రేవంత్ రెడ్డి ఈ ఆదిత్యానాథ్ దాస్?ను నీటి పారుదల శాఖ సలహాదారుడిగా నియమించుకున్నారనేది స్పష్టం అన్నారు. అసలు కమిటీనే వేయొద్దంటే కమిటీ వేశారని ఆ కమిటికి ఆదిత్యానాథ్ చైర్మన్ అంటే దొంగకు తాళం ఇచ్చినట్లే కదా? అని ప్రశ్నించారు. రేవంత్ కోవర్ట్ అనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఉద్యమ ద్రోహి మాత్రమే కాదు, జల ద్రోహి అని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం 11.12.2025 చివరి తేదీతో టెండర్ వేస్తే, అది అయిపోయాక తెలంగాణ ప్రభుత్వం 16 తేదీ నాడు కోర్టుకు వెళ్లింది.

'టోల్ ఫ్రీ ప్రయాణానికి అనుమతి ఇవ్వండి'.. నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి లేఖ

### రేవంత్ రెడ్డి ఢిల్లీకి కదలాలి:

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతులు జారీ చేసిందిని తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం తీసుకోకుండానే సీడబ్ల్యూసీ అనుమతులు ఇవ్వడంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం, నీటి ప్రయోజనాలకు గండి పడుదుంతని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అనుమతులు వచ్చాయని ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోరు పారేసుకోవడం తప్ప చేసేదేం లేదని ఇకనైనా తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడాలన్నారు. అసెంబ్లీలో చిల్లర ప్రసంగం కాదు.. బనకచర్ల, గోదావరి నల్లమలసాగర్ కు వ్యతిరేకం అని అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. సీడబ్ల్యూసీ అనుమతుల రద్దు కోరుతూ ఢిల్లీలో ధర్నా చేద్దాంమని రేవంత్ రెడ్డి ఢిల్లికి కదలాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్?లో కూర్చొని ఆంధ్రాకు, బాబుకు దాసోహం కావొద్దన్నారు.

# డిసెంబర్ 31న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్...




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ డిసెంబర్ 31న రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రెబ్బెన ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు జిల్లా ఎస్పీ నికిత పంత్ ఏ ఎస్ పి చిత్తరంజన్ ఆదేశాలను రెబ్బెన సీఐ సంజయ్ ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో డిసెంబర్ 31న నాలుగు ప్రత్యేక బృందాలతో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రధానంగా యువత మద్యం సేవించి రోడ్లపై కేరింతలు కొడుతూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు డీజేలు పెద్ద పెద్ద సౌండ్ తో కూడిన మైక్ లను ఏర్పాటు చేసి ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని తప్ప రోడ్లపై కేకులు కట్ చేయడం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం కూడళ్ల వద్ద చలి మంటలు వేయటం వంటివి నిషేధం అన్నారు మండలంలో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన అనవసర అల్లర్లకు దిగిన కేసులు నమోదు చేయక తప్పదన్నారు ప్రతి ఒక్కరు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు

# భూక్య సోమిలి పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండలం సీత్లాతండ గ్రామం, సోమ్లా తండకు చెందిన భూక్య సోమిలి పార్థివదేహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్, గరిడేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కల్మలచెరువు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను, వార్డు నెంబర్ ఆరె వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుగులోతు జమ్మూ మక్కా నాయక్, గుగులోతు బాబు నాయక్, ఉమ్మడి కృష్ణారెడ్డి, కోళ్ల కనకాల్ రెడ్డి, బేడదల రంగారెడ్డి, నట్టే సత్యనారాయణ, బండ్ల వెంకట్ రెడ్డి, గుగులోతు చెన్ను, గుగులోతు శంకర్, గుగులోతు నాగేందర్, గుగులోతు బాలు, గుగులోతు కమల, గుగులోతు హరిశ్చంద్ర, భూక్య హేతే, భూక్య బాలు, భూక్య రాముడు, భూక్య శీను తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ భూక్య సోమిలి గారి మృతి తండా ప్రాంతానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమం శోకసంద్రభంగా కొనసాగింది.

# పాపన్నపేటలో ఉత్తరద్వారం ద్వారా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న భక్త జనం

ఘనంగా వైకుంఠ ఏకాదశి





**అక్షరవిజేత,పాపన్నపేట :** వైకుంఠ ఏకాదశి పర్వదినమును పురస్కరించుకుని మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి వేడుకలను నిర్వహించారు. పాపన్నపేట లోని పాతూరు- శ్రీ వెంకటేశ్వర ఆలయంలో, నాగసానిపల్లి పద్మనాభ స్వామి ఆలయంలో, మల్లంపేటలోని హరి హర క్షేత్రం లో ఉత్తరద్వారం ద్వారా భక్తులు దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుల నేతృత్వంలో మంగళవారం ఉదయం మహాగణపతి పూజ,పుణ్యాహావచనం,శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి పంచామృతంతో అభిషేకం,వైకుంఠద్వారా దర్శనం, శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి అంగరంగవైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల భక్త జనులందరూ విచ్చేసి ఉత్తర ద్వారం గుండా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు, అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సవం

వాసవి క్లబ్ షాద్ నగర్ వారి ఆధ్వర్యంలో



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ గత సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో గతంలో కూడా విద్యార్థులకు వైట్ అండ్ వైట్ డ్రెస్సులు, వాటర్ ప్యూరిఫైయర్ ఎన్నో రకాలుగా విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం వాసవి క్లబ్ షాద్ నగర్ కార్యదర్శి కొవ్వూరు నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు సాయి కీర్తన వెంకటేష్ అభిరామ్ లకు 6000 నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రిటైర్మెంట్ ఉపాధ్యాయులు పాండు రంగయ్య వాసవి క్లబ్ షాద్ నగర్ అధ్యక్షులు కల్వ మాణిక్యం కోశాధికారి గుబ్బ సురేష్ కుమార్ శంకర్ ఉపాధ్యాయులు లోకేష్ శివ శంకర్ శ్యాంసుందర్ యాదయ్య విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

జిల్లాలో డిసెంబర్ 31 సాయంత్రం
నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల నిర్వహణ
డీజే లకు అనుమతులు లేవు
అనుమతులు లేనిదే బహిరంగ
ప్రోగ్రాములు ర్యాలీలు ఈవెంట్స్ నిర్వహించరాదు
డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడ్డ వాహనాలు ట్రిపుల్ రైడింగ్
రాంగ్ సైడ్ డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ చేసిన వాహనాలు సీజ్
మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లిదండ్రులపై కేసులు తప్పవు
రోడ్లపై కేక్ కటింగ్ లు టపాకాయలు వెలిగించడం
బైక్ రేసింగ్ లు చేయడం చట్ట ప్రకారం నేరం చర్యలు తప్పవు
బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ
ప్రజలకు ఇబ్బందులు గురి చేసే వారిపై చర్యలు తప్పవు
నూతన సంవత్సరం శుభాకాంక్షలు పేరుతో సైబర్ నేరగాళ్లు
సైబర్ మోసాలకు పాల్పడే
అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలి
జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపిఎస్..



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ జిల్లావ్యాప్తంగా 31 డిసెంబర్ రాత్రి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ తెలిపారు ప్రజలు పోలీసులు సూచించినటువంటి సూచనలను పాటించాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు డిసెంబర్ 31 రాత్రి మరియు నూతన సంవత్సరం సందర్భంగా యువత ప్రశాంత వాతావరణంలో నిబంధనలకు లోబడి వేడుకలను నిర్వహించుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా వేడుకలు నిర్వహణ చేపట్టాలని తెలిపారు శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లా పోలీసు వ్యవస్థ పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి వాహనాలు సీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనదారులు రాంగ్ సైడ్ డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ స్పీడ్ రేసింగ్ లాంటివి చట్ట విరుద్ధమని తెలిపారు మైనర్లు వాహనాలు నడిపినట్లు అయితే వారిపై మరియు వారి తల్లిదండ్రులపై కేసులు తప్పవని హెచ్చరించారు ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే లకు అనుమతులు లేవని నూతన సంవత్సరం సందర్భంగా రోడ్లపై కేక్ కటింగ్ లు చేస్తూ ఉన్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు ఇళ్లపై సౌండ్ బాక్స్ లతో మైక్ సిస్టంలతో వేడుకలను నిర్వహించేవారు కచ్చితంగా పోలీస్ అనుమతులను తీసుకోవాల్సిందని సూచించారు అనుమతులు లేనిదే ర్యాలీలు సభలు సమావేశాలు ఈవెంట్లు ప్రోగ్రామ్ లు నిర్వహించరాదని జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. యువత నిబంధనలకు లోబడి వ్యవహరించాలని పట్టణాల్లో రేసింగ్ లో చేస్తూ పట్టుబడితే చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు నూతన సంవత్సర శుభాకాంక్షలు అనే పేరుతో సైబర్ నేరగాళ్ళు ఫేక్ లింకులు పంపించే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త వహించాలని అన్నారు

# యూరియా కోసం రైతుల అల్లాడింపు

గరిడేపల్లి మన గ్రోమోర్ లోను
ఇదే పనిగా వ్యవహరిస్తున్న అధికారులు
మన సాయిల్ లిక్విడ్ 1500
రెండు కట్టలకు ఒకటి అంట కడుతున్నారు
బంగారం ధరను తలపిస్తున్న
ఎరువుల రేట్లు

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండల పరిధిలో యూరియా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రభుత్వ ధరకు అందాల్సిన యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఫర్టిలైజర్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. పీఏసీఎస్ ద్వారా రైతులకు చేరాల్సిన యూరియాను ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన రూ.266 ధరకు అమ్మాల్సిన యూరియాను కొంతమంది వ్యాపారులు రూ.500 వరకు విక్రయిస్తూ రైతులపై అదనపు భారం మోపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాలు, గాలిదుమ్ముల వల్ల పంటలు నేలవారగా భారీ నష్టాలు చవిచూసిన రైతులకు ఇది మరింత కష్టంగా మారింది. ఇదే సమయంలో కోత మిషన్ రేట్లు కూడా పెరిగి ఒక్కో ఎకరాకు రూ.3500 వరకు వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. “మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు” పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మన గ్రోమోర్ కేంద్రం ప్రారంభమైందన్న ఆనందం ఎక్కువసేపు నిలవలేదని రైతులు వాపోతున్నారు. అక్కడ కూడా యూరియా సంచిని రూ.266కే ఇస్తామని చెప్పి, అదనంగా రూ.1500 విలువైన మన సాయిల్ లిక్విడ్ మందులు కొనాలంటూ షరతులు విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఆశ్రయిస్తే అధికారులు అందుబాటులో ఉండడం లేదని, కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక ఎకరా



పంట పండించేందుకు విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీలు, రవాణా ఖర్చులు కలిపి లెక్కేస్తే చివరకు మిగిలేది అప్పులేనని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో బాధ్యత వహించాల్సిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ధర్నాలకు దిగుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరం



రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ విద్యార్థులకు చిన్ననాటి నుండి విద్యతోపాటు క్రమశిక్షణ క్రీడలు ఎంతో అవసరం అని రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ అన్నారు మంగళవారం రెబ్బెనలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పిల్లలకు కరాటే సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకదారుడా అని ఇస్తాయని విద్యుత్ తో పాటు క్రీడలు ఉన్నట్లయితే ఉద్యోగాలలో అవకాశం ఉంటుందని ఎస్ఐ అన్నారు ఈ పాఠశాల నుండి లెక్చరర్ గా డాక్టర్లుగా ఇంజనీర్లుగా పోలీస్ డిపార్ట్మెంట్లో తదితర అన్ని అంశాలలో విద్యార్థులు ఉద్యోగులు చేయడం ఎంతో గర్వకారణం అని అన్నారు అనంతరం రెబ్బెన సర్పంచ్ దుర్గం భరద్వాజ్ మాట్లాడుతూ ఎస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గత 28 సంవత్సరాల నుండి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం ఎంతో గర్వకారణం అని ఈ పాఠశాలలో చదివిన పిల్లలు ప్రతి సంస్థలు ఉన్నత ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డారని ఆయన అన్నారు పిల్లలు క్రమశిక్షణతో పాటు మంచిగ చదివి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన తెలిపారు అనంతరం విద్యార్థులు వరంగల్ లో కరాటే కటాసులో ఫైటింగ్లలో బంగారు పథకాలు సాధించిన వారికి మెడల్స్ మెడలో వేసి సర్టిఫికెట్లను అందజేశారు పాఠశాల యాజమాన్యం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దుర్గం భరద్వాజ్ ను పాఠశాలకు మొదటిసారిగా వచ్చిన ఎస్ఐ వెంకటకృష్ణను ప్రత్యేకంగా చాలు వాళ్ళతో పూల భోగి ఇచ్చి ఘనంగా సన్మానించారు పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ్ కుమారి ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు రాజేశం మంజు నర్మదా నవ్య లిల్లికుట్టి మేఘన అజయ్ మహేష్ లో ఉన్నారు

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎస్ఎఫ్ఐ జెండా ను ఆవిష్కరించిన
జిల్లా కార్యదర్శి అక్బర్.
విద్యార్థుల సమస్యలు
పరిష్కరించేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం
ఆగదు.

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు . ఎస్ ఎఫ్ ఐ ఆవిర్భావం సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, “అధ్యయనం -పోరాటం” నినాదంతో డిసెంబర్




29,30,31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి ప్రస్తుతం దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ప్రస్తుతం దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన , చరిత్రని వక్రీకరించే విద్యను విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ ,నాయకులు సింధు,రెహాన్,సాయి ,జునైద్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ అంటే పర్యావరణ విధ్వంసమా.?

తెలంగాణ చేనేత ఐక్యవేదిక
స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రధాన సమస్య పర్యావరణం జీవం పుట్టి పెరిగి, మనుగడ సాగించాలి అంటే అనుకూలంగా ఉండే పర్యావరణ వాతావరణం ఉండాలి. భూమి మీద పర్యావరణమే ప్రధానమైనది. ఒకప్పుడు ప్రకృతిదే పై చేయిగా ఉండి, తొలి మానవులకు పర్యావరణంతో ఎక్కువ సంబంధం ఉండేది. పెట్టుబడి సమాజం ఏర్పడిన తర్వాత దాని వికాసం ప్రకృతి మొదలైంది. అది నేడు జీవ,మానవ మనుగడకే పెను ప్రమాదంగా తయారైంది. ముందు కనీసం పీల్చుకోవటానికి ఆక్సిజన్ లభించని పరిస్థితి నేడు పొంచి ఉంది. ఢిల్లీ వాసులు ఈ పరిస్థితిని నేడు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ఆరావళి పర్వతాలపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై ప్రజలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తూ, దీనిపై తమ నిరసనను తెలుపుతున్నారు. భూమి ఉపరితలం నుంచి వందమీటర్లు లేదా అంతకుమించి ఎత్తు ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణిస్తారు. అంతకన్నా తక్కువ ఎత్తు ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దీంతో బడా బాబులైన ఆదాని, అంబానీ సాగించే మైనింగ్ ప్రక్రియకు చట్టబద్ధత లభించింది. ఆరావళి పర్వత శ్రేణులలో తొంభై శాతం గుట్టలు వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులోనే ఉన్నాయి. దీంతో తొంభై శాతం పర్వత శ్రేణులు మైనింగ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇదే జరిగితే ఉత్తర భారతం ఎడారిగా మారిపోతుంది. పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతుంది. దీన్ని అడ్డుకో వాల్సిన బాధ్యత నేడు ఈ దేశ ప్రజలపై ఉంది. ఆరావళి పర్వతాలు ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన ముడత పర్వతాలలో ఒకటిగా



భూగోళశాస్త్రం గుర్తించింది. ఇవి పశ్చిమ భారతంలోని రాజస్థాన్ నుంచి హర్యానా, ఢిల్లీ, గుజరాత్ వరకు సుమారు ఏడువందల కిలోమీటర్లు పొడవునా వ్యాపించి ఉన్నాయి. ఈ పర్వతాలలో కొన్ని ఉత్తర భారత నదులైన బనస్, లూనీ, సబర్మతి, సాహిబి, చరచ్, చంబల్, అహర్ లాంటి నదులు పుట్టి రాజస్థాన్, గుజరాత్ నుండి ప్రవహించి, ఎడారి, చిత్తడి నేలలకు నీటిని అందిస్తాయి. తాగునీరు, సాగునీరు కూడా అందిస్తూ ఇక్కడి ప్రజలకు జీవాధారంగా ఉన్నాయి. చారిత్రకంగా థార్ ఎడారి విస్తరించకుండా, ఇసుక తుఫానులను కూడా అడ్డుకుంటూ, గోడగా నిలుస్తున్నాయి. ప్రకృతి పరంగా ఎన్నో జీవ, జంతు, పక్షి జాతులకు ఆవాసంగా ఉంటూ, జీవవైవిధ్యం కలిగి పర్యావరణాన్ని సంరక్షిస్తున్నాయి. అలాగే ఉత్తర భారతావనికి సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతూ వేల సంవత్సరాలుగా ఈ పర్వతాలు ఉత్తర భారతంలో వాతావరణం, నీటి లభ్యత, నేల స్వభావం మీద ప్రభావం చూపుతూ పర్యావరణాన్ని కాపాడుతున్నాయి ఈ ప్రాంతంలోని రాళ్లు, మట్టి, అడవులు, వర్షపు నీటిని నేలలోకి చొరబడి, నిలువ ఉండేలా చేస్తూ, భూగర్భ జలాల పునరుత్పత్తికి సహాయపడుతూ. ఇక్కడి సహజ జీవ ఆవరణ వ్యవస్థను సంరక్షిస్తున్నాయి. నేడు ఢిల్లీ, ఉత్తర భారతంలో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతూ ఉంది.ఈ తరుణంలో ఆరావళి పర్వతాలలో మైనింగ్ జరిగితే, ఢిల్లీ వాసులకు పీల్చుకోవటానికి గాలి కూడా దొరకదు. ఈ ప్రాంతంలో పర్యావరణం పూర్తిగా దెబ్బతిని ఢిల్లీ ఖాళీ అయ్యే అవకాశం ఉంది. ఆరావళి ఉత్తర భారతావనికి ప్రకృతి ప్రసాదించిన ‘ఊపిరితిత్తులు’ఈ పర్వతాలు లేకుంటే ఏం జరుగుతుందో ఊహించ డానికే కష్టంగా ఉంది.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# పల్లెల్లో మళ్లీ మొదలైన రాజకీయ వేడి



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి కొత్త పాలకవర్గాలు కొలువుదీరిన వేళ, పల్లెల్లో ఇప్పుడు 'కో-ఆప్షన్' సభ్యుల ఎంపిక చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ పాలనలో భాగస్వామ్యం వహించే ముగ్గురు కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై అందరి కన్ను పడింది. వార్డు సభ్యులతో సమానమైన ప్రోటోకాల్, గౌరవం ఉండటంతో ఈ పదవుల కోసం స్థానిక నాయకుల వద్ద భారీగా పైరవీలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై ప్రత్యేక కథనం:పల్లె పాలనలో కీలక ఘట్టమైన పంచాయతీ ఎన్నికల కోలాహలం ముగిసింది. సర్పంచులు, ఉప సర్పంచులు తమ బాధ్యతలను స్వీకరించి అభివృద్ధి బాట పట్టారు. అయితే ఇప్పుడు గ్రామాల్లో రెండో విడత రాజకీయ వేడి మొదలైంది. అదే 'కో-ఆప్షన్' సభ్యుల నియామకం. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో ముగ్గురు సభ్యులను కో-ఆప్షన్ పద్ధతిలో ఎంపిక చేయాల్సి ఉండటంతో ఆ పదవుల కోసం ఆశావహులు రంగంలోకి దిగారు. హోదా ఉంది..కానీ ఓటు హక్కు లేదు, కో-ఆప్షన్ సభ్యులకు గ్రామ సభల్లో, పంచాయతీ సమావేశాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్డు సభ్యులతో సమానంగా వీరికి అధికారాలు, ప్రోటోకాల్ ఉంటుంది. గ్రామ అభివృద్ధికి సంబంధించి వీరు ఇచ్చే సలహాలు, సూచనలకు ప్రాధాన్యత ఉంటుంది. అయితే ఒక ముఖ్యమైన నిబంధన ఏమిటంటే,వీరు సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనవచ్చు కానీ, ఏదైనా అంశంపై తీర్మానం చేసేటప్పుడు ఓటు వేసే హక్కు వీరికి ఉండదు. కేవలం సలహాదారులుగా మాత్రమే వీరి పాత్ర పరిమితం. సాధారణంగా మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లలో మైనారిటీలకు కో-ఆప్షన్ పదవులు దక్కుతాయి. కానీ గ్రామ పంచాయతీల్లో నిబంధనలు భిన్నంగా ఉన్నాయి.ఆ ముగ్గురు సభ్యులు ఈ క్రింది వర్గాల నుంచి ఉండాలి. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిని ఎంపిక చేయాలి. మహిళా సంఘాల బలోపేతం కోసం, మహిళా సాధికారత ప్రతినిధిగా ఆమెకు ఒక స్థానం దక్కుతుంది. ప్రభుత్వ కార్యకలాపాలు,జీవోలు, పాలనా పరమైన అంశాలపై పట్టు ఉన్న ఒక విశ్రాంత ఉద్యోగిని సభ్యుడిగా ఎంపిక చేయాలి. దీనివల్ల పంచాయతీ నిర్ణయాల్లో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూసే అవకాశం ఉంటుంది. గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయితీ కి భూమిని దానం చేసిన వారు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలు లేదా గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐలకు ఈ మూడవ స్థానాన్ని కేటాయించాలి.

**పైరవీల్లో ఆశావహులు:**

ఈ పదవుల ఎంపికలో స్థానిక సర్పంచ్ మరియు ఎమ్మెల్యేల నిర్ణయం కీలకం కావడంతో ఆశావహులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. వార్డు సభ్యులుగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన వారు. ఎన్నికల్లో సర్పంచ్ విజయం కోసం ఆర్థికంగా, అంగబలంతో సహకరించిన అనుచరులు, పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు,వీరంతా తమకు ఎలాగైనా ఈ గౌరవప్రదమైన పదవిని కట్టబెట్టాలని నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై రచ్చబండల వద్ద జోరుగా బెట్టింగ్‌లు, చర్చలు సాగుతున్నాయి.

**త్వరలో అధికారిక ఉత్తర్వులు?**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలోనే ఈ నియామక ప్రక్రియ పూర్తి కానుంది. పంచాయతీ నిధులను వినియోగించడం,అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఈ ముగ్గురు సభ్యుల పాత్ర కీలకం కానుంది. ఎంపికైన వారు గ్రామాభివృద్ధికి తోడ్పడతారా లేక కేవలం రాజకీయ పునరావాసంగా ఈ పదవులు మిగిలిపోతాయా అనేది వేచి చూడాలి.

# చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష

కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 56 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎస్ఎస్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ సందర్భంగా చేవెళ్లలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.1970లో కేరళలోని త్రివేండ్రం లో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిందని అధ్యయనం, పోరాటం నినాదంతో ముందుకెళ్తుందని అన్నారు. చదువుతూ పోరాడు.చదువుకై పోరాడు అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ విద్యా రంగ, విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. గత 56 సంవత్సరాల నుంచి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహిస్తూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు. ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ గెలవడం అందుకు నిదర్శనమని అన్నారు విద్యార్థుల సమస్యలపై స్కాలర్షిప్స్ ఫీజు నెంబర్స్మెంట్స్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉ న్నటువంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనేక పోరాట నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అల్లి దేవేందర్,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు ఇర్ఫాన్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల ఉపాధ్యక్షులు ఎండి ఇర్ఫాన్, సహాయ కార్యదర్శి మణికంఠ, పవన్, ఆకాష్, శ్రీహరి, బన్నీ ,సన్నీ ,జై గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# తాగడంలో తగ్గేదేలే...!

గతేడాదికంటే ఎక్కువ కేసులు

**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా మనవాళు తాగడంలో తగ్గేదేలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నట్లు ఉంది. ఎందుకంటే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పోయినసారి కంటే ఈసారి ఇంకా ఎక్కువ అవ్వడం ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది. జిల్లా వ్యాప్తంగా పలుకేసుల పోలీసుల వార్షిక నివేదికను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. 2024వ సంవత్సరానికి గాను డ్రంక్ అండ్ డ్రైవ్ 6563 కేసులు నమోదు కాక 2025 వ సంవత్సరానికి 11716 కేసులు నమోదవడం విశేషం. అంతేగాక పోలీసులు నేరవార్షిక నివేదికను విడుదల చేయగా అందులో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూసాయి. రోడ్డు ప్రమాదాలు పోయిన సంవత్సరం 636 జరగగా 350 మంది చనిపోగా 625 మంది క్షతగాత్రులు అయ్యారు. అదే ఈ సంవత్సరం 598 ప్రమాదాలు జరగగా 247 మంది చనిపోగా 598 మంది క్షతగాత్రులయ్యారు. వ్యక్తిగత కక్షలు, ఆస్తుల కోసం పోయిన సంవత్సరంలో 28 కేసులు నమోదు కాగా ఈసారి 30 కేసులు నమోదయ్యాయి. అత్యాచారాలు సైతం 44 కేసులు నమోదయ్యాయి. పేకాట కేసులు 2024 సంవత్సరంలో 38 నమోదు కాక 2025వ సంవత్సరంలో 73నమోదయ్యాయి. మిస్సింగ్ కేసులు కూడా ఈసారి ఎక్కువే అని చెప్పవచ్చు 2024 సంవత్సరంలో 450 కాగా 2025వ సంవత్సరంలో 492 కేసులు నమోదు అయ్యాయి. వాన తనిఖీ లు 24 సంవత్సరంలో రెండు లక్షల 72వేల 060 కేసులు నమోదు కాక 2025వ సంవత్సరానికి గాను మూడు లక్షల పదహారు వేల 727 నమోదైనట్లు తెలుస్తుంది. దొంగతనాలు 212 కాగా దోపిడీలు 11కేసులు నమోదయ్యాయి. పగటి దొంగతనాలు 31, రాత్రి దొంగతనాలు 168, గొలుసు దొంగతనాలు 3, ఈవ్ టీజింగ్ కేసులు నాలుగు, మత్తు మాదకద్రవ్యాల కేసులు 16 నమోదయినట్లు తెలుస్తోంది.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం







శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

సహకారంతో రైతుబజార్ ను ఆధునికరిస్తాం

రైతు బజార్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం

మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్


**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రైతు బజార్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పీలారం మల్లేశంతో కలిసి రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు బజార్ లో రైతులు, వ్యాపారస్తులు అమ్ముకునే విధంగా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో రైతు బజార్ ను ఆధునీకరిస్తామని అన్నారు. రైతు బజార్లో రైతులు త్రాగడానికి మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించి రైతుల కష్టాలను తీరుస్తామని అన్నారు. కూరగాయలు అమ్ముకునే ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను అందజేస్తామని అన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వడం వలన ఎవరి స్థానాలలో వారే కూర్చునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, బక్క అర్చన యాదగిరి, నరేందర్, నవీన్, రాజు నాయక్, రమేష్ నాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో రహస్యంగా జింక మాంసం విక్రయిస్తున్న వ్యాపారి









15 కిలోల జింక మాంసం

అడవి జంతువులకు సంబంధించిన తోలు

చర్మం తలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్‌లో జింక మాంసాన్ని విక్రయిస్తున్న ఒక వ్యక్తిని రాజేంద్రనగర్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు.నిందితుడి నుంచి భారీగా మాంసం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. సులేమాన్ నగర్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫానుద్దీన్ అనే వ్యక్తి తన నివాసంలో రహస్యంగా జింక మాంసం విక్రయిస్తున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. ఈ క్రమంలో ఎస్వోటీ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ సోదాల్లో నిందితుడి వద్ద సుమారు 15 కిలోల జింక మాంసం దొరికింది. కేవలం మాంసమే కాకుండా.. అటవీ జంతువులకు సంబంధించిన తోలు చర్మం, తలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ జింకలను వనపర్తి జిల్లాలోని పెబ్బేరు ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు. పెబ్బేరు పరిసర అటవీ ప్రాంతాల్లో జింకలను వేటాడి.. అక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా వాహనాల్లో హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నారు. నగరానికి తీసుకువచ్చిన తర్వాత వాటిని వధించి.. కిలో మాంసాన్ని సుమారు 800 రూపాయలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. కేవలం ధనార్జనే ధ్యేయంగా ఈ అక్రమ దందా సాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఈ కేసులో ఇర్ఫానుద్దీన్‌ను ప్రధాన నిందితుడిగా భావిస్తున్నప్పటికీ.. దీని వెనుక పెద్ద ముఠా ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. పెబ్బేరులో జింకలను వేటాడేది ఎవరు? వేటగాళ్లకు, నగరంలోని విక్రేతలకు మధ్య ఉన్న సంబంధాలు ఏమిటి? ఈ సరఫరా గొలుసులో ఇంకా ఎవరెవరు ఉన్నారు? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. కేవలం ఒకే చోట కాకుండా నగరంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ మాంసం సరఫరా అవుతోందా అనే అంశాన్ని అత్తాపూర్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఎవరు ఎంత పెద్ద వారైనా చట్టం ముందు సమానమే

డిసెంబర్ 31 రాత్రి గరిడేపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉక్కు పాదం

న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

గరిడేపల్లి ఎస్సై చెలికంటి నరేష్



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గరిడేపల్లి మండల వ్యాప్తంగా గరిడేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, వాహన తనిఖీలు కఠినంగా నిర్వహించనున్నట్లు గరిడేపల్లి పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల సమయంలో ఎవరైనా "మా నాన్న ఎవరో తెలుసా, మా అంకుల్ ఎవరో తెలుసా, మా బ్యాగ్రౌండ్ తెలుసా" వంటి మాటలు చెప్పినా ఎలాంటి మినహాయింపులు ఉండవని, చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సహా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ తీసుకునే భద్రతా చర్యలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. వేడుకలలో ఎలాంటి ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కావున ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించి నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని గరిడేపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# భక్తులతో కిటకిటలాడిన లక్ష్మీనారాయణస్వామి దేవాలయం



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** డిజైన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి(వైకుంఠ ఏకాదశి) ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచి ఉత్తర ద్వారం దర్శనానికి భక్తులు బారులు తీరడం కనిపించింది. స్వామివారిని దర్శించుకుని పక్కనే గల రాజరాజేశ్వర స్వామిని సైతం దర్శించుకున్నారు. దీంతో అక్కడ భక్తుల రద్దీ అధికంగా కనిపించింది స్వామికి వివిధ రకాల పూజలు ఘనంగా చేశారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలతో రావద్దు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్చాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపు నిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు ఉపయోగ పడతాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

# జిల్లాస్థాయి మాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన శివంపేట కేజీబీవీ విద్యార్థిని ఆర్,సక్కుబాయి!

గణిత ఉపాధ్యాయురాలు రాధికను అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ !!







**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం పాఠశాల విద్యార్థిని %=% సక్కుబాయి తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయిలో జరిగిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ బహుమతి సాధించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతి ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గణిత ఉపాధ్యాయురాలు రాధికను మరియు విద్యార్థిని సక్కుబాయిని అభినందించారు.పాఠశాల ప్రత్యేక అధికారినీ మంజుల మండల విద్యా శాఖ అధికారి శ్రీ బుచ్చా నాయక్ శివంపేట మండల టీఎంఎఫ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా గణిత ఫోరం ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, కోశాధికారి జన్ పాషా, తదితరులు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర స్థాయి లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గుడెబల్లూర్ గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారికి ప్రతేక పూజలు అభిషేకం చేసి స్వామి వారిని అలంకరించారు స్వామి వారి దర్శనానికి భక్తులు అశేష సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు తెల్లవారు జామున నుండి వైకుంఠ ఏకాదశి భక్తులకు దర్శనానికి అన్ని ఏర్పాట్లు శ్రీ వారి సేవకులు ఆధ్వర్యంలో పూర్తి చేశారు. రాత్రి భక్తులు గోవింద నామ స్మరణతో భజనలు చేస్తారు అని తెలిపారు

# నూతన సంవత్సర వేడుకలకు డీజే కు అనుమతి లేదు

గణపురం ఎస్సై రేఖ అశోక్



**అక్షర విజేత,గణపురం:** గణపురం మండలం నూతన సంవత్సర సందర్భంగా గణపురం మండల పరిధిలో ఎవరైనా డీజే సౌండ్ పెట్టిన , మద్యం తాగి వాహనాలు నడిపిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని గణపురం ఎస్సై రేఖ అశోక్ అన్నారు. గణపురం మండల పరిధిలోని డిజె సౌండ్ యజమానులను నూతన సంవత్సర సందర్భంగా డీజే సౌండ్ సిస్టం ను పెట్టకుండా ఉండేటందుకు స్థానిక ఎమ్మార్వో ముందు ఆరు నెలలకు లక్ష రూపాయల పూచికతతో బైండ్ ఓవర్ చేయడమైనది.సంక్రాంతి సందర్భంగా ఎవరైనా చైనా మాంజ ఉపయోగించిన వాటిని అమ్మకం చేసిన షాపు యజమానుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును. డిజె సౌండ్ సిస్టం యజమానులు మండల ప్రజలు ఇట్టి విషయమును మంచి మనసుతో అర్థం చేసుకొని గణపురం పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరారు. అదేవిధంగా అందరూ కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర ఉత్సవాలను జరుపుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని తెలిపారు.

# వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు





**అక్షర విజేత స్టేట్ బ్యూరో :**ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకన్న ఆలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉదయం ఐదు గంటల నుండి భక్తులు తండోపతండాలుగా వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా గోవింద గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మ్ రోగింది. భక్తులు పెద్ద ఎత్తున రావడంతో దేవాలయం కోలాహలంగా కిటకిటలాడింది వివిధ గ్రామాల, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాల స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ మోహన్ అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. " విజిలెన్స్ ఎస్పీ భాస్కరరావు, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి బీమ్ శర్మ, సిఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు వినయ్ కుమార్, లలిత, నవీన్, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# శివాకేశవ ఆలయంలో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి ఉత్సవాలు



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణం లోని శివకేశవ ఆలయంలో ఉదయం 5.15గ.ని.లకు వివేకానంద యూత్ క్లబ్ నిర్వహణ లో ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం ప్రభాకారచార్యులు,మురళిచార్యులు రాఘవులు సమక్షన లో ఉత్తర ద్వారా దర్శనం పూజా కార్యక్రమం జరిపారు. అనంతరం శివకేశవ స్వాముల కళ్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. పూసాల భూమేశ్-వసంత దంపతులు పుస్తెమట్టెలు పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. శివకేశవ స్వాముల దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్,క్రబ్ అద్యక్షులు కస్తూరి వెంకటేశం, సెక్రటరీ ఐట్ల మల్లేశం, కోశాధికారి సిరిపురం తిరుపతి, దూస రాము, తాటిపెల్లి అంజయ్య, మామిడాల నిరంజన్, చైర్మన్ గుర్రం నీరజారెడ్డి, బలిజ మల్లిఖార్జున్, పూసాల భూమేశ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం









సర్పంచుల సన్మాన కార్యక్రమానికి
ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి గారు
రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ
ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను సన్మానించ సభ
26 ఏళ్లకే మక్తల్ మేజర్ గ్రామ పంచాయతీకి
సర్పంచ్ అయ్యాను - మంత్రి వాకిటి శ్రీహరి గారు
గ్రామీణ అభివృద్ధిలో సర్పంచుల
పాత్రకీలకం - మంత్రి వాకిటి శ్రీహరి
పండుగ సాయన్న స్ఫూర్తితో, కానిస్టేబుల్ ఉద్యమ స్ఫూర్తితో
ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తాను - మంత్రి వాకిటి శ్రీహరి
ముదిరాజులకు బీసీ ఏ కావాలా
మంత్రి పదవి కావాలా అంటే మంత్రి పదవి వదులుకోవడానికి
సిద్ధంగా ఉన్నాను - మంత్రి వాకిటి శ్రీహరి
జనాభా దామాషా ప్రకారం ముదిరాజులు ఎక్కువగా
ఉన్నారు,అసెంబ్లీలో,పార్లమెంటులో
ప్రాతినిధ్యం పెరగాలి - మంత్రి వాకిటి శ్రీహరి
ముదిరాజ్ల ఐకత్య చాటేందుకు పరేడ్
గ్రౌండ్లో సభ ఏర్పాటు చేయాలి -మంత్రి వాకిటి శ్రీహరి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మెప్పించి ముదిరాజ్
సామాజిక వర్గాన్ని బీసీ ఏ లోకి చేర్చే
ప్రయత్నం చేస్తాను - మంత్రి వాకిటి శ్రీహరి

**అక్షర విజేత హైదరాబాద్ :** బీసీ-డి నుండి బీసీ- ఏ కు ముదిరాజ్ సామాజికవర్గం మార్చేలా పరేడ్ గ్రౌండ్లో సభ ఏర్పాటు చేయాలిని మంత్రి వాకిటి శ్రీహరి గారు పిలుపునిచ్చారు.మంగళవారం ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సన్మాన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలమైనదన్నారు.ప్రజాప్రతినిధులలో సూర్పంచులకు మాత్రమే రాజ్యాంగం చెక్ పవర్ కల్పించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇప్పుడు సర్పంచులుగా గెలిచిన వారందరూ భవిష్యత్తులో ఎమ్మెల్యేలుగా,ఎంపీలుగా గెలుపొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.తాను 26 ఏళ్లకే మక్తల్ మేజర్ గ్రామపంచాయితీకి కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన ఏకైక సర్పంచ్ అయ్యానని గుర్తు చేశారు.ముదిరాజుల ఆలోచన విధానంలో మార్పు వచ్చిందంటే మీరే నిదర్శనమన్నారు.పండుగ సాయన్న స్ఫూర్తితో, కానిస్టేబుల్ ఉద్యమ స్ఫూర్తితో,మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచన విధానంతో,అంబేద్కర్ ఇచ్చిన వాటాతో రాజకీయంగా ముదిరాజ్ల అభివృద్ధికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.జనాభా దామాషా ప్రకారం ముదిరాజులు ఎక్కువగా ఉన్నారు అందుకు అనుగుణంగా అసెంబ్లీలో,పార్లమెంటులో ప్రాతినిధ్యం పెరగాలన్నారు.ఒకవేళ సందర్భంలో మంత్రి పదవి కావాలా లేక బీసీ డి నుండి బీసీ ఏ చేర్చాలని అడిగితే క్షణం ఆలోచించకుండా మంత్రి పదవి వొదులుకుంటా న్నారు. ఒకవైపు బీసీ బిడ్డగా మంత్రిగా అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూనే నా జాతి కోసం ఆలోచిస్తానునన్నారు.మంత్రిగా ముదిరాజ్ బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ ఏ లో ముదిరాజులను చేర్చేలా ఒప్పిస్తానన్నారు.త్వరలోనే ముదిరాజుల ఐకత్య చాటేందుకు పరేడ్ గ్రౌండ్లో సభ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్,మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్,మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్,ముదిరాజ్ సామాజికవర్గ నాయకులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో బస్వాపూర్ లో చీరల పంపిణీ



బస్వాపూర్ సర్పంచ్ ఎం నవనీత శేఖర్ రెడ్డి

**అక్షర విజేత దేవరకద్ర : -** దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం మేరకు ఇంద్రమ్మ చీరల పంపిణీ చేశారు. దేవరకద్ర మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో గ్రామ సర్పంచ్ మందడి నవనీత శేఖర్ రెడ్డి సమక్షంలో మహిళా సంఘం సభ్యులు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందడి నవనిత శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బాజోల్లా రాజు, తిరుపతి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎస్ నరసింహ రాజేందర్ రాణి లావణ్య పుష్పమ్మ, రహిమత, వెంకట్ రాములు, ఉస్మాన్ రవి రఘు, బాలచందర్, వెంకట్ రాములు, రాజు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో చివరి వరకు పోరాడితే విజయం









జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
క్రీడలు మనిషిలోని నైపుణ్యతను,
క్రీడాస్ఫూర్తిని చాటుతుంది.
విజయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా
స్థాయి క్రికెట్ లీగ్ పోటీల విజేతలకు బహుమతులు
ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** క్రీడలలో ముందుకు సాగాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, జట్టులో క్రీడాకారుల సమన్వయంతోనే విజయం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కొణిజర్ల లోని విజయ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నందు నిర్వహిస్తున్న ఈతరం క్లబ్, ఈనాడు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ క్రికెట్ లీగ్ 2025' ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల ముంగిపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలలో సీనియర్ విభాగంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో హార్వెస్ట్ జూనియర్ కళాశాల, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టులకు విభాగాల వారిగా విజేతలకు, రన్నరఫ్ జట్టులకు ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేసి, ప్రోత్సాహక బహుమతులను క్రీడాకారులకు కలెక్టర్ అందజేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

యువతకు క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ఉషాకిరణ్, రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైకుంఠ ఏకాదశి శోభ

తులసీమాలలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ







**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవం భక్తిరసభరితంగా, వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో అత్యంత పుణ్యకరమైన ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసరాలు భక్తుల సందడితో తెల్లవారుజామున నాలుగు గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాల ంప్రారంభమయ్యాయి. అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి తులసీమాలలు, పుష్పమాలెలతో ప్రత్యేక అలంకారం చేసి పూజలను ఘనంగా నిర్వహించారు.ఉత్తర ద్వారంగా స్వామివారు వైకుంఠ ప్రవేశ దర్శనం ఇవ్వగా, ఉదయం నుంచే భక్తులు స్వామివారి దివ్య దర్శనం కోసం ఆసక్తిగా ఎదురుచూశారు. "ఓం శ్రీ రామాయ నమః" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. మహిళలు, వృద్ధులు, యువకులు, చిన్నారులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. స్వామివారిసేవలో పాలుపంచు కోవడంతమకు ఆధ్యాత్మిక ప్రశాంతిని కలిగించిందని భక్తులు ఆనందంవ్యక్తం చేశారు.

# వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం రాయికల్ ఎస్.ఐ. సి.హెచ్. సుధీర్ రావు


**ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు**

**ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం**




**అక్షరవిజేత, రాయికల్:** ఆంగ్ల నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలని నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సుధీర్ రావు అన్నారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్. పి.) అశోక్ కుమార్ (ఐ.పీ.ఎస్.) ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ యంత్రాంగం పక్క కార్యచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నామని, 2025డిసెంబర్ 31 బుధవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి మండల పరిధిలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి పట్టణ మరియు గ్రామాలలో నిరంతర పెట్రోలింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నాము పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడ ఆంగ్ల నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని, పిల్లలు పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, న్యూ ఇయర్ ఆనందంగా ప్రారంభం కావాలి గాని, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుసారం రాయికల్ పోలీస్ శాఖ నిబంధనలు,సూచనలు పట్టణ, మండల ప్రజలకు ఈ విధంగా తెలియజేస్తూ ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజా జీవనానికి భంగం కలిగించే విధంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాము. టపాసులు,మైకులు విపరీతమైన శబ్దం పెట్టి ఎవరికైనా ఇబ్బంది కలిగించకూడదు. డీజే లు నిషేధం వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం.ఇండ్లపై ప్రైవేటు, ఆస్తులపై పట్టణ,గ్రామాలలో వీధి దీపాలపై రాళ్లువేయడం,అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. బైక్ రేసింగ్,త్రిబుల్ రైడింగ్,సైలెన్సర్లను తీసేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే చట్టపరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన,వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటాం. మద్యం దుకాణాలు నిర్ణీత సమయంలో మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసును నమోదు చేస్తామని, మైనర్ల వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే సంరక్షణలపైన కేసుల నమోదు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఏ లాంటి కార్యక్రమాలైన నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. పైన తెలిపిన అంక్షలు ఎవరైనా అతిక్రమించినా ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్ కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని, 2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామని రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు అన్నారు.

# అటల్ బిహారీ వాజపేయి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి





కంటోన్మెంట్ బోర్డుకు బానుక నర్మద మల్లిఖార్జున్ వినతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అధికారికంగా, శాశ్వతంగా నిర్వహించాలని కోరుతూ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ ముఖ్య కార్యనిర్వాహక అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎక్కడా లేనివిధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని స్థాపించి, సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో పరిసరాలను సుందరీకరించి అటల్ బిహారీ వాజపేయి పార్కు గా అభివృద్ధి చేయడం గర్వకారణమన్నారు. ఇటీవల ఈ విగ్రహాన్ని గౌరవనీయ రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. దేశానికి అపార సేవలందించిన అటల్ బిహారీ వాజపేయి సేవలను తరతరాలకు గుర్తు చేసేలా, ఆయన జయంతి దినోత్సవం మరియు వర్ధంతి దినాన్ని ప్రతి సంవత్సరం కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేందుకు బోర్డు సాధారణ సమావేశంలో రిజల్యూషన్ ఆమోదించి శాశ్వతంగా అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై సానుకూల నిర్ణయం తీసుకొని అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బి.ఎన్. శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ప్రభుత్వ ఆదాయానికి గండి? పట్టించుకోని అధికారులు

**అనుమతులు లేని వెంచర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ అక్రమ వెంచర్ నిర్మాణం**

**336 సర్వే నెంబర్ భూమిని లేఅవుట్ చేయకుండా**

**గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా వెంచర్**

**తక్షణమే స్పందించి అక్రమ వెంచర్ పై చర్యలు చేపట్టాలి**

**ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన**

**బంగారు గల్లా లాజర్**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్**





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరంలో 336 సర్వే నెంబర్ భూమిని లే అవుట్ చేయకుండా గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమంగా వెంచర్ నిర్మాణం చేశారని వెంటనే అక్రమంగా చేసిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గల్లా లాజర్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ అందజేశారు.మహేశ్వరం ఎంపీడీవో మహేశ్వరంలో 336 సర్వే నెంబర్ గల భూమిని లేఅవుట్ చేయకుండా గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా బిజినెస్ చేసుకుంటున్నారని లక్షల రూపాయలు కిరాయితీసుకుని వైన్స్ షాపులకు రెంటుకు ఇచ్చుకుంటున్నారని మహేశ్వరంలో అక్రమ లే అవుట్ లను వెంటనే తొలగించాలని కోరారు. మహేశ్వరంలో పేరడు నెంబర్ 1 సర్వే నెంబరు లో గల 5 ఎకరాల పొలంలో అక్రమ లేఅవుట్ చేసి గోడలు కట్టుచున్నారని సర్వే చేసి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.మహేశ్వరంలో సర్వేనెంబర్ 161 ఊర చెరువు కట్ట కింద అక్రమంగా చేసిన వెంచర్ లో ప్లాట్లు చేసి గ్రామపంచాయతీకి ఎలాంటి ఆదాయం లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుచున్నారని ఇలాంటి వెంచర్ను వెంటనే తొలగించాలి అదేవిధంగా మహేశ్వరంలో కొత్తగా నిర్మించిన పిఎస్ వై కన్వెన్షన్ ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మించారని 25-12-2025 నాడు ఉదయం ఆర్ అండ్ బి వారి పర్మిషన్ లేకుండా ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద మహేశ్వరం నుండి పులిమామిడి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డును పగలగొట్టి కన్వెన్షన్ నుండి వచ్చే మురుగు మలినాలను 7,6,5,4 వార్డులలో హరిజన బస్తీలలో కలుపుచున్నారు. కన్వెన్షన్ యజమానులపై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ తరఫున ఫిర్యాదు చేస్తున్నామని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గల్లా లాజర్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, గద్ద గూటిజంగయ్య, ఆంగోత్ గోపాల్ నాయక్, అల్లే రాకేష్, తెలిపారు.

# జిల్లాలో 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు లభ్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి రోజు ఉదయం 6 గంటల**

**నుంచి యూరియా పంపిణీ ప్రారంభం.**

**యూరియా లభ్యతపై పత్రిక**

**ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్.**



**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 10 వేల 88 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 4300 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరతలు లేవని తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 18 వేల 982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పర్మిషన్ ఉన్న దగ్గర విశ్వ జ్యోతి పాఠశాల ని నడిపించాలి.ఎస్ఎఫ్ఐ

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్**



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:** పర్మిషన్ ఉన్న దగ్గర విశ్వ జ్యోతి ప్రైవేట్ పాఠశాల నడిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి %వీజూ% కి వినతి పత్రం అందజేయడం. జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ మాట్లాడుతూ విశ్వ జ్యోతి పాఠశాల వెంకటాపురం మండలం కేంద్రంలో పర్మిషన్ ఒక దగ్గర ఉంటే మరోచోట ఆ ప్రైవేట్ పాఠశాలను నడిపిస్తున్నారని వారు ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు పర్మిషన్ ఉన్న దగ్గర మీ పాఠశాల నడిపించాలని చెప్పినా కానీ ఆ యొక్క పాఠశాల ప్రిన్సిపల్ తను ఇష్టానుసారంగా నాకు ఎవరు అడ్డు లేరు అని తనకు ఇష్టం వచ్చినట్టు పాఠశాలను నడిపిస్తున్నారని వారన్నారు. పర్మిషన్ దగ్గర నడిపిస్తున్న పాఠశాలను గుర్తింపు రద్దుచేసి ఆ యొక్క పాఠశాలను సీజ్ చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ఆ పాఠశాలలో క్వాలిఫికేషన్ టీచర్స్ ఉన్నారో లేరో విచారణ జరిపి ఆ యొక్క పాఠశాల పూర్తిస్థాయిలో రద్దు చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనీ పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులను తో సహా భవిష్యత్తులో పాఠశాల రద్దు అయ్యే వరకు పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామల రమేష్, వంశీ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం




**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య ఆధ్వర్యంలో ఆర్ఎక్స్ పర్ట్ సూపర్ స్పెషలిటీ ఈ క్లినిక్ వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించినారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు,బి. పి. షుగర్ , సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేని రమేష్, రిజినల్ హెడ్ చెని వెంకటేష్,బ్రాంచ్ మేనేజర్ కీర్తన, వార్డు సభ్యులు లింగంపెల్లి అనిల్,దర్శనం మరియ,మిసరగండ్ల అనిల్, బొప్ప శ్రీనివాస్, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన సదస్సు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని వెల్జీపురం గ్రామం ఎస్సీ కాలనీలో జరిగిన పౌర హక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అసమానతలు తొలగి రాజ్యాంగం ద్వారా పొందిన హక్కులను సమాజంలో కులమత బేధాలు లేకుండా అందరికీ అందేటట్టు చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సంగెపు వేణు, సంగెం ముత్తవ్వ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తాడూరి లక్ష్మణ్, అధికారులు జీపీవో రమేష్ , ఆర్ఐ శశి కుమార్ , వీపీవో రమణారెడ్డి, ఉపాధ్యాయులు హరికృష్ణ రెడ్డి సీఆర్పీ జక్కుల నర్సయ్య, అంగన్వాడి టీచర్ మంజుల, వీఆర్ఏ రాజేశం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ కు సన్మాన కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు జుట్టు నరేష్ పత్తి కుంట పల్లె నాయిని శ్రీనివాస్ వంతడుపుల కు ఆటో యూనియన్ సభ్యులందరి సమక్షంలో సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఆటో యూనియన్ అధ్యక్షులు సావనపెల్లి రవి, నరేందర్,మల్లేశం,జి తిరుపతి, అంజి,జగన్,పరశారమ్,రాజు, నారాయణ, డి తిరుపతి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరానికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు కలగాలి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గంలో నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందించి సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చేయాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీ సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తూ, అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజల ఐక్యతతోనే కాలనీల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, కనకరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించిన వల్లారపు శ్రీనివాస్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ సతీసమేతంగా నామాలగుండులోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీతాఫలమండీ డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి పర్వదినం ఎంతో పవిత్రమైనదని, ఈ శుభ సందర్భంగా తెలుగుప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలందరి జీవితాల్లో శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర దర్శనంతో కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంతంగా ముగిసింది.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్న బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీవిష్ణు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ శుభ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ భరత్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంతో పాటు మూసాపేటలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దివ్య ఆశీస్సులతో కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్, కూకట్పల్లి ఓబీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ శ్రీహరి పటేల్, తూము కొండల్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్



**అక్షర విజేత: హన్మకొండ/పరకాల :** మంగళవారం పరకాల పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ స్వతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో స్వతంత్ర పోరాట వారసత్వంతో చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని ఈ 55 సంవత్సరాల కాలంలో దేశంలోని విద్యార్థి ఉద్యమానికి ఎస్ఎఫ్ఐ నాయకత్వం వహిస్తూ ఎన్నో విజయాలను విద్యారంగంలో ఎన్నో మార్పులను తీసుకొచ్చిందని అన్నారు. ఈ ఉద్యమ కాలంలోనే ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారని తెలిపారు నేటికీ విద్యారంగం సమస్యలతో కొట్టవిమర్శించారు. అంపశ్యపై ఉందని విమర్శించారు ప్రభుత్వాలు 1970మేల్కొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ఆధునికరిస్తే తప్ప విద్య గాడిన పడే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్మాన మహోత్సవ ఆహ్వానం

తుంబూరు దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి.



**అక్షర విజేత ఖమ్మం:-** పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల నూతన సర్పంచులకు ఆహ్వానం! ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ పాలేరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ నాయకులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా, నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు మరియు మిత్రపక్షాల సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. కార్యక్రమ వివరాలు డిసెంబర్ 31వ తేదీ సమయం: ఉదయం 11:00 గంటలకు

**వేదిక:** ఎస్.ఆర్. గార్డెన్స్, ఖమ్మం వైరా రోడ్. ఆయా గ్రామాల సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

## ఖమ్మం కమిషనరేట్ ప్రజలకు ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ వారి సూచనలు

బెల్లం సత్యనారాయణ ట్రాఫిక్ సిఐ ఖమ్మం.




**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు వారి కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని కోరుతున్నాము. యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దు. చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయి. నూతన సంవత్సర వేడుకలు కారణం గా ఖమ్మం నగరం నలు మూలల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి. స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు. మీరు షాపింగ్ కి లేదా ఏదైనా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ, ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా చూసుకోగలరు.

## మల్లంపేట రామాలయంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



ఉత్తర ద్వారం ద్వార దర్శించుకున్న భక్తులు





**అక్షరవిజేత,పాపన్నపేట :** ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని మల్లంపేటలోని హరి హర క్షేత్రంలో మంగళవారం వేడుకలు వైభవంగా జరిగాయి.ఆలయంలో కొలువైన శ్రీ సీతా రామ చంద్రస్వామి లక్ష్మణ సహిత హనుమాన్, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, హనుమాన్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి, నవగ్రహ దేవత మూర్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు శివ శ్రీ శివ శాస్త్రి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శివ శ్రీ మడుపతి ప్రభులింగం, మణికంఠ స్వామి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు ప్రథమంగా మహా గణపతి పూజ, పంచామృత అభిషేకం అలంకరణ చేసి ప్రధాన మూర్తులైన శ్రీ సీతారామ లక్ష్మణ సహిత హనుమాన్, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వార్లకు రుద్ర పురుషసూక్త, శ్రీ సూక్త విధానేన పంచామృత, ఫలోదక, హరిద్రా, కుంకుమ అభిషేకం నిర్వహించి అలంకరణ చేసి ఆంజనేయ స్వామి వారికి చందన సమర్పణ చేశారు. మహా నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి ఇచ్చారు.ఉత్తర ద్వార పాలక పూజ అనంతరం స్వామి వారిని ఉత్తర ద్వారంగుండా పాపన్నపేట మండల ఎంపీపీ మాజీ అధ్యక్షురాలు పుల్లన్నగారి చందన ప్రశాంత్ రెడ్డి, సినియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ పట్లోళ్ల బాపురెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పుల్లన్నగారి మోహన్ రెడ్డి, సర్పంచ్ పుట్టి పద్మ-రమేష్, వివిధ పార్టీల నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు దర్శించుకున్నారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల మాజీ మండల అధ్యక్షులు చందన ప్రశాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పుట్టి పద్మ రమేష్, గ్రామ పెద్దలు బాపురెడ్డి, మోహన్ రెడ్డి, రాంరెడ్డి, లచ్చిరెడ్డి, చంద్రయ్య, లక్ష్మగౌడ్, చెన్నగౌడ్,కృష్ణమూర్తి, కందిపల్లి సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు దుర్గపతి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగించొద్దు

చిన్నంబావి ఎస్సై నాగరాజు.




**అక్షర విజేత, చిన్నంబావి :** ఎస్సై నాగరాజ్ మాట్లాడుతూ చిన్నంబావి మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలి అని శాంతిభద్రతలకు భంగం కలిగించద్దని ఎస్సై నాగరాజు సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలో ప్రజల శాంతి భద్రతను దృష్టిలో ఉంచుకొని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలనీ అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా మరియు కేసు నమోదు చేయబడుతుంది. ర్యాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్‌లు, అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్దం చేయడం నిషేధం.అని అన్నారు బహిరంగా ప్రదేశాలలో మద్యం సేవించడం రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం అని అన్నారు.డీజే నిషేదాం శబ్ద కాలుష్యం కలిగించే డీజేలు, అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్‌లకు అనుమతి లేదు. అసభ్య ప్రవర్తన రహదారులపై గుంపులు గుంపులుగా చేరి ఇతరులకు అసౌకర్యం కలిగించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరం, అనుమతి లేని ర్యాలీలు వేడుకలు పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, పార్టీల నిర్వహణకు వీలు లేదు,పబ్లిక్ ప్రాపర్టీకి నష్టం రోడ్ సైన్‌బోర్డులు, స్ట్రీట్ లైట్లు తదితర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కేసులు నమోదు చేస్తారు. సైబర్ భద్రత: న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో వచ్చే ఫేక్ లింక్స్, కాల్స్‌కు స్పందించవద్దు. బ్యాంక్, ఓటీపీ వివరాలు ఎవరికీ ఇవ్వకండి. మైనర్లకు వాహనాలు ఇవ్వకండి. ఇలాంటి ఘటనల్లో తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయి అని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే 100కు డయల్ చేయాలని ఆయన తెలిపారు.

## యూరియా సరఫరా నిరంతరం పర్యవేక్షించాలి

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే






**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** మండల క్లస్టర్ స్థాయిలో వ్యవసాయ అధికారులు ప్రతిరోజు యూరియా సరఫరాపై పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక సహకార సంఘాల అధికారులతో యూరియా నిల్వలు, సరఫరా, వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వ పథకాలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలోని ప్రైవేటు డీలర్లు, మార్క్ ఫెడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాముల్లో నిల్వలను, భవిష్యత్తు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుత అవసరానికి యూరియా నిల్వలు సరిపోతాయని అన్నారు. కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు యూరియా సరఫరా లో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత వ్యవసాయ అధికారికి తెలియజేయాలని అన్నారు. రైతులు యూరియా సరఫరాలో ఏవైనా సమస్యలు ఎదుర్కుంటే మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు ఎరువుల నిల్వలు, అమ్మకాల వివరాలు జిల్లా కేంద్రానికి తెలియజేయాలని అన్నారు. పీఎం సమ్మాన్, ఫసల్ బీమా, పీఎం కిసాన్ యోజన, కృషి విజ్ఞాన కేంద్రం, ధాన్యం కొనుగోలు తదితర అంశాలు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యులు, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలింపు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజనగర్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని మున్సిపల్ నాలిలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని మార్వాడి యువ మంచ్ అధ్యక్షుడు అరుణ్ లోయ అంబులెన్స్ ఏర్పాటు చేసి సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మానవతా కార్యక్రమంలో పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సహకరించారు. సమయానికి స్పందించిన యువత చర్యలను స్థానికులు ప్రశంసించారు.

## నూతన సంవత్సర వేడుకలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ రెబ్బెన లో విద్యార్థులతో రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ రెబ్బెన సర్పంచ్ దూరంగా దుర్గం భరద్వాజ్ లో నూతన సంవత్సర సాంబ్రాలను మంగళవారం రోజు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నూతన సంవత్సరం లో అందరు పిల్లలు బడికి రెగ్యులర్గా రావాలని మంచిగా చదువుకోవాలని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ్ కుమారి ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు రాజేశం మంజు లిల్లి నర్మదా నవ్య లక్ష్మి మహేష్ అజయ్ మేఘన నాతో పాటు తదితరులు ఉన్నారు

## పర్మిషన్ ఉన్న దగ్గర విశ్వ జ్యోతి పాఠశాల ని నడిపించాలి.ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** పర్మిషన్ ఉన్న దగ్గర విశ్వ జ్యోతి ప్రైవేట్ పాఠశాల నడిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి %వీజూ% కి వినతి పత్రం అందజేయడం. జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ మాట్లాడుతూ విశ్వ జ్యోతి పాఠశాల వెంకటాపురం మండలం కేంద్రంలో పర్మిషన్ ఒక దగ్గర ఉంటే మరోచోట ఆ ప్రైవేట్ పాఠశాలను నడిపిస్తున్నారని వారు ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు పర్మిషన్ ఉన్న దగ్గర మీ పాఠశాల నడిపించాలని చెప్పినా కానీ ఆ యొక్క పాఠశాల ప్రిన్సిపల్ తను ఇష్టానుసారంగా నాకు ఎవరు అడ్డు లేరు అని తనకు ఇష్టం వచ్చినట్టు పాఠశాలను నడిపిస్తున్నారని వారన్నారు. పర్మిషన్ దగ్గర నడిపిస్తున్న పాఠశాలను గుర్తింపు రద్దుచేసి ఆ యొక్క పాఠశాలను సీజ్ చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ఆ పాఠశాలలో క్వాలిఫికేషన్ టీచర్స్ ఉన్నారో లేరో విచారణ జరిపి ఆ యొక్క పాఠశాల పూర్తిస్థాయిలో రద్దు చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనీ పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులను తో సహా భవిష్యత్తులో పాఠశాల రద్దు అయ్యే వరకు పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామల రమేష్, వంశీ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి



**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏఎస్‌రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి వివిధ ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశిని తెలుగులో ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని తెలిపారు. ధనుర్మాసం పుష్య మాసం లో వచ్చే ఈ పవిత్రమైన రోజున మహావిష్ణువు వైకుంఠ ద్వారం తెరిచి భక్తులకు మోక్షాన్ని ప్రసాదిస్తాడని నమ్మకం ఉందన్నారు. ఈ రోజున విష్ణువు ముక్కోటి దేవతలతో భూలోకానికి వచ్చి దర్శనమిస్తాడని పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉపవాసం, జాగరణ చేయడం ద్వారా సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తులతో కలకలలాడిన పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ధనుర్మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి రోజున విష్ణువును దర్శించుకుంటే పాపాలు తొలగిపోయి, అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో వైకుంఠ ఏకాదశి ఒకటని సికింద్రాబాద్ పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈఓ సత్య మూర్తి తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా వేలాది మంది భక్తులు వచ్చి నట్లు ఆయన తెలిపారు. భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది నెలకొన్నది. భక్తి పారవశంతో వారందరూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. వైకుంఠంలోని ద్వారాలు తెరుచుకుంటాయని పురాణాలు చెప్పుతున్నాయని వెల్లడించారు.అందుకే దేవాలయాల్లో ప్రత్యేకంగా వైకుంఠ ద్వారం,ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామిని దర్శించుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు. ఇలా ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగి మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. ముక్కోటి అనగా 33 కోట్ల మంది దేవతలు వైకుంఠానికి చేరుకుని శ్రీమహావిష్ణువును దర్శించుకుంటారని వివరించారు. అందుకే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు. ఇక ఈ రోజు దానధర్మాలు, పూజలు కోటి రెట్లు ఫలితం పొందుతారని పురాణాలు చెబుతున్నాయని వివరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు కఠిన ఉపవాసం ఉండటం బియ్యంతో చేసిన ఆహారాన్ని పూర్తిగా దూరంగా ఉంటారని పేర్కొన్నారు. ఏకాదశి జాగరణ సందర్భంగా తెల్లవారు జామువరకు విష్ణు నామస్మరణ చేస్తూ జాగరణ చేయడం ప్రత్యేకం. ఆలయ చైర్మన్ జింక వెంకట్ రాజ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు నీలం ప్రకాశ్ రావు ముదిరాజ్, దర్గా రవికుమార్, పంపాల నరసింహ, మైసాని శేఖర్ ముదిరాజ్, డా. ప్రభాకర్ దొంత, మెదిడా కోటేశ్వర్ రావు, కొప్పురవూరి సుధాకర్ గుప్తా, అప్పాల నాగేశ్ యాదవ్,గరిపల్లి నీలిమ,గండి మాధవి గౌడ్, ఇనుగంటి కిరణ్, కె. రాజు ముదిరాజ్, దండుగుల ఏలం రావు ముదిరాజు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తనయుడు ముకుల్, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, వార్డ్ వన్ మారుతి గౌడ్ పాండు యాదవ్, తదితరులు పాల్గొని స్వామి ని దర్శించుకున్నారు.

# శ్రీ భగీవి భద్రేశ్వర దేవాలయ దుకాణాల సముదాయం త్వరలోనే ప్రాంరంభం

### వీరశైవ సమాజం, దేవాదాయ శాఖ

### అధికారుల పర్యవేక్షణలో కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి

### ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి దేహంగా ఆలయ చైర్మన్ పదవిగా బాధ్యతలు అవకాశం కల్పించినప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల, వీరశైవ సమాజం సభ్యుల సలహాలతో , అదే విధంగా పలువురి ప్రముఖుల సూచనలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది... ఎప్పుడైతే స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాయసహాకరలు, సూచనలు చైర్మన్ గా నాకు, మా కమిటీ సభ్యులు వేయ్యి ఏనుల బలం లభించనట్టు అయింది, దీనితో భద్రప్ప గుడి సాక్షిగా జరుగుతున్న అభివృద్ధికి ఆటంకాలు కల్గించాలని ఎన్ని దృష్ట శక్తులు అడ్డుపడిన గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది సమాజం సభ్యుల కోరిక మేరకు దాసోహం కట్టి చూపినం.దాసోహం పూర్తి అయినా వెంటనే తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ పూర్తి సలహా సూచనలతో పురతనమైన షాపింగ్ కాంప్లెక్స్ శిధిల వ్యవస్థలో ఉందని గుర్తించి దుకాణదారులు ఇష్టపూర్వకంగా నూతన కాంప్లెక్స్ నిర్మాణనికి అంగీకరించడంతో వీరశైవ సమాజం సభ్యుల సూచనలు, సలహాలతో పూర్తిగా దేవదాయ శాఖ నిబంధనలతో అధికారుల పరివేక్షణలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభించడం జరిగింది. దుకాణదారులు, అధికారులు, తాండూర్ ప్రజలందరూ పూర్తి సహాయ సహాకరాలు అందించడంతో అతి తక్కువ సమయంలోనే కాంప్లెక్స్ నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి, అతి త్వరలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కాంప్లెక్స్ సముదాయంను ప్రారంభించడం జరుగుతుందని, ఈ అభివృద్ధి పనులను రాజకీయంగా కొంత మంది ఓర్చుకోలేకపోతున్నారని, అభివృద్ధిని అడ్డుకోవాడని రోజు ఒక్క అబద్దాపు ప్రచారాలు తెర లెప్పడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయని,ప్రజలందరూ ఈ కుట్ర రాజకీయలు గమనిస్తున్నారని, అలాంటి వారికీ ప్రజలే మ బుద్ధి చెబుతారని, మేము ఆలయ కమిటిగా ఆలయ అభివృద్ధి మా జెండా గా పని చేస్తామని అన్నారు తాండూర్ నడి ఒడ్డున వెలసిన పవిత్రమైన దేవాలయం శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తనకు చైర్మన్ పదవిగా బాధ్యతలు అవకాశం కల్పించినప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల, వీరశైవ సమాజం సభ్యులు, తాండూరులో పలువురి ప్రముఖుల సూచనలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది... ఎప్పుడైతే స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాయసహాకరలు, సూచనలు చైర్మన్ గా నాకు, మా కమిటీ సభ్యులు వేయ్యి ఏనుల బలం లభించనట్టు అయింది, దీనితో భద్రప్ప గుడి సాక్షిగా జరుగుతున్న అభివృద్ధికి ఆటంకాలు కల్గించాలని ఎన్ని దృష్ట శక్తులు అడ్డుపడిన గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది సమాజం సభ్యుల కోరిక మేరకు దాసోహం కట్టి చూపినం.దాసోహం పూర్తి అయినా వెంటనే తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ పూర్తి సలహా సూచనలతో పురతనమైన షాపింగ్ కాంప్లెక్స్ శిధిల వ్యవస్థలో ఉందని గుర్తించి దుకాణదారులు ఇష్టపూర్వకంగా నూతన కాంప్లెక్స్ నిర్మాణనికి అంగీకరించడంతో వీరశైవ సమాజం సభ్యుల సూచనలు, సలహాలతో పూర్తిగా దేవదాయ శాఖ నిబంధనలతో అధికారుల పరివేక్షణలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభించడం జరిగింది. దుకాణదారులు, అధికారులు, తాండూర్ ప్రజలందరూ పూర్తి సహాయ సహాకరాలు అందించడంతో అతి తక్కువ సమయంలోనే కాంప్లెక్స్ నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి, అతి త్వరలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కాంప్లెక్స్ సముదాయంను ప్రారంభించడం జరుగుతుందని, ఈ అభివృద్ధి పనులను రాజకీయంగా కొంత మంది ఓర్చుకోలేకపోతున్నారని,అభివృద్ధిని అడ్డుకోవాడని రోజు ఒక్క అబద్దాపు ప్రచారాలు తెర లెప్పడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయని,ప్రజలందరూ ఈ కుట్ర రాజకీయలు గమనిస్తున్నారని, అలాంటి వారికీ ప్రజలే మ బుద్ధి చెబుతారని, మేము ఆలయ కమిటిగా ఆలయ అభివృద్ధి మా జెండా గా పని చేస్తామని అన్నారు

# కమలాపూర్ లో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ...

### ముఖ్యఅతిథిగా స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ దేవేందర్

### ఎడి,జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ వై రాధా కిషన్....






**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ లో మంగళవారం రోజున గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ దేవేందర్ ఎడి, జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వై రాధా కిషన్ సందర్శించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వేయించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 1120 గొర్రెలకు 155 మేకలకు ఈరోజు ఉచిత నట్టల నివారణ మందులు వేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ నూతన సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ వి ఏ ఎస్, డాక్టర్ బాలకృష్ణ వి ఏ ఎస్ కమలాపూర్, సుమన్ ఎల్ ఎస్ ఎ, గట్టయ్య ఓఎస్, గోపాలమిత్ర సాదిక్, గొర్రెలు, మేకల పెంపకం దారులు పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్వాల్‌లో ఘనంగా రాక్‌వుడ్స్ పాఠశాల సాంస్కృతిక ఉత్సవాలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఆల్వాల్‌లోని రాక్‌వుడ్స్ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను నృత్య ప్రదర్శనల ద్వారా ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారుల నుంచి పెద్ద తరగతి విద్యార్థుల వరకు చేసిన నృత్యాలు, కళా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలను చూసిన తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు రాక్‌వుడ్స్ పాఠశాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామ నాయుడు, సీఈవో సుబ్రమణ్యం, సెంట్రల్ ఆఫీస్ ప్రతినిధి రేష్మా, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. సాంస్కృతిక ఉత్సవాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని పేర్కొన్నారు.

# దేవాలయం దగ్గర బోరుకు మరమ్మతులు.

### గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారు గ్రామంలో గత కొన్ని రోజులుగా చెన్నకేశవ స్వామి దేవాలయం దగ్గర బోరు చెడిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు నూతన గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, బోరు మోటర్ ను తొలగించి పరిశీలన చేయడం జరిగింది. మెకానిక్ బోరు మోటర్ పూర్తిగా చెడిపోయి కాలిపోవడం జరిగింది. ఈ మోటారు పనికిరాదు ఈ స్థలములో కొత్త మోటర్ తేపించి వెయ్యాలని వారు అన్నారు . తక్షణమే కొత్త మోటర్ తెప్పించి గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, వేయించడం జరిగింది. ప్రజల అవసరాల నిమిత్తము కొత్త మోటర్ వేసి నీళ్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రస్తుతము ఆ మోటర్ ద్వారా నీళ్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, గ్రామ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

### పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ సర్కార్

### పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన 407 మంది లబ్ధిదారులకు 4కోట్ల 07లక్షల 06వేల 512 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బోయిన్పల్లి 119 డివిజన్‌కు చెందిన రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందిన విషయం తెలిసి, ప్రభుత్వం నుంచి ఆయనకు రూ. 2 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంజూరైన ఎల్.ఓ.సి చెక్కును లబ్ధిదారుడు పోచయ్యకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. పేదలు అనారోగ్య కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా భరోసా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్ ఇతరులు పాల్గొన్నారు.

# 5లక్షల రూపాయలు విలువచేసే వెండి ఆభరణాలు అందజేసిన

### జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి సంతోష్ కుమార్ దంపతులు

### ప్రజలందరిని సుఖసంతోషాలతో చల్లగా చూడాలి



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి సంతోష్ కుమార్ దంపతులు రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్లోని టీఎన్జీవోస్ కాలనీలో వెంకన్న గుట్టపై గల శ్రీ వెంకటేశ్వర స్వామి కి 5 లక్షల రూపాయలు విలువచేసే వెండి ఆభరణాలను అందజేశారు. ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం ద్వారా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆదర్శ కాలనీలోని జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి సంతోష్ కుమార్ దంపతులు స్వామివారికి రూపాయలు ఐదు లక్షలు విలువచేసే రెండు కిలోల వెండి ఆభరణాలను బహుకరించారు. ఆలయ కమిటీ సభ్యులు జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి సంతోష్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు.వారి కుటుంబానికి భగవంతుడు అన్ని విధాలుగా మంచి జరగాలని ఆలయ కమిటీ వారు భగవంతుని ప్రార్థించారు. ధర్మో రక్షిత రక్షితః ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అదేవిధంగా ప్రతి ఒక్కరు తోచిన విధంగా ఆలయానికి సహాయం చేసే గుణం ఉండాలన్నారు. ఐదు లక్షల రూపాయల విలువ చేసే ఆభరణాలు అందజేసిన జయదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి సంతోష్ కుమార్ దంపతులు ప్రతి ఒక్కరు అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలి

### దేవరకద్ర ఎస్సై బి నాగన్న



**అక్షర విజేత దేవరకద్ర :** -నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ తోపాటు కౌకుంట్ల మండలంతో పాటు మండలాలలోని గ్రామాల ప్రజలు శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దేవరకద్ర ఎస్సై బి నాగన్న తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాతో పాటు కేసులునమోదు చేస్తాం, బైక్ రేసింగ్‌లు, అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్దం చేస్తే చర్యలు తీసుకుంటాం. రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట ప్రకారం నేరంగా పరిగణిస్తాం. రహదారులపై గుంపులు గుంపులుగా చేరి ఇతరులకు అసౌకర్యం కలిగించడం, అసభ్యంగా ప్రవర్తిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అన్నారు. రోడ్ సైన్‌బోర్డులు, స్ట్రీట్ లైట్లు తదితర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తారు. ఏదైనా ఈవెంట్, పార్టీ లేదా సమావేశం నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలి. న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో వచ్చే ఫేక్ లింక్స్, కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. బ్యాంక్, ఓటీపీ వివరాలు ఎవరికీ ఇవ్వవద్దు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు. ఏలాంటి సంఘటనలు జరిగిన వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయి తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. పోలీస్ తనిఖీలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా ప్రజలు సహకరించాలి. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని దేవరకద్ర ఎస్సై బి నాగన్న విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం అధ్యక్షులు గంగాధర్



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ప్రతి పేదవాడి స్వంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు భయపడాల్సిన అవసరం లేదని తిరిగి మళ్ళీ అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆధ్వర్యంలో జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ సేట్, దర్పల్ సంతోష్, సాయిని బస్వరాజ్, చింతల హన్మండ్లు, ఖలీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు






**అక్షరవిజేత రాయికల్:** రాయికల్ పట్టణ, మండలములోని వైష్ణవ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి మహోత్సవం భక్తిరసభరితంగా, కన్నుల పండుగగా, వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో 15 రోజుల నుండి పూజలు అందుకుంటున్న శ్రీమన్నారాయణస్వామివారు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం భక్తులందరు స్వామి వారిని సేవించుకొని స్వామివారి అనుగ్రహం పొందారు. ఆలయాలు భక్తుల సందడితో వేకువ జామున నాలుగు గంటలకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో సుప్రభాత సేవ, అభిషేకం,అర్చన లు నిర్వహించి ఉత్తర ద్వారా దర్శనము భక్తులకు కలిగించారు. స్వామివారికి తులసీమాలలు, పుష్పమాలాలతో ప్రత్యేక అలంకారం చేసి పూజలను ఘనంగా నిర్వహించారు.ఉత్తర ద్వారంగా స్వామివారు వైకుంఠ ప్రవేశ దర్శనం ఇవ్వగా, ఉదయం నుంచే భక్తులు స్వామివారి దివ్య దర్శనం కోసం ఆసక్తిగా ఎదురుచూశారు. జై శ్రీమన్నారాయణ జై జై శ్రీమన్నారాయణ భక్తుల స్మరణ తో ఆలయ ప్రాంగణం మార్మోగింది . భక్తులు స్వామివారి కృపకు పాత్రలైనారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడంతోతమకుఆధ్యాత్మిక ప్రశాంతిని కలిగించిందని, జీవితంలో కష్టసుఖాలు లేకుండా భగవంతుడు చూస్తాడని భక్తులు ఆనందంవ్యక్తం చేశారు.

## కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు





**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని కుషాయిగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుషాయిగూడ లోని శ్రీ వేంకటేశ్వరుని ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమం లో ఈఓ వీరేశం గారు,సీత రామ్ రెడ్డి,చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, కేశట్టి ప్రసాద్ ,కోబరినోరి నాగ శేషు,,కాప్రా సాయి గౌడ్ నీరజారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, కాసుల పోచయ్య, కాసుల సతీష్, సుజిత్, క్రాంతి, రఘు, వెంకట్ గౌడ్, హీరాలాల్ నాయక్, చరణ్,గోపాల్ యాదవ్, సుజిత్,ధమోధర్ చారి,సద్నంద్, పూర్ణ యాదవ్,రాకేష్ యాదవ్,మేఘ రాజు, అజీజ్, శ్రీకాంత్ రెడ్డి, ఖరీం,లింగం, కిషోర్, కిట్టు,రామ్, సంధ్య, నిర్మల, భవాని, సునీత,పాల్గొన్నారు.

## మహిళలను పీడిస్తున్న బోన్‌లాస్ అస్థికి సుస్తీ



కొద్దిపాటి బరువు ఎత్తినా, బలం ప్రయోగించి పని చేసినా, చిన్న దెబ్బ తగిలినా కొంతమందికి ఎముక పుటుక్కుమంటుంది. ఆ పని కష్టమైనది కాదు. కానీ, ఎముక ఏ పనికీ సహకరించలేనంత బలహీనంగా మారిపోతే అలా జరుగుతుంది. అప్పటి దాకా ఏ నొప్పీ లేకుండా ఉన్న ఎముక ఎప్పటి నుంచో బలహీనపడుతూ వస్తుందని విరిగాకే తెలుస్తుంది. ఎందుకిలా జరుగుతుందో? ఎవరికిలా జరుగుతుందో? ఈ వారం ఊపిరిలో తెలుసుకుందాం. పుట్టినప్పటి నుంచి ఎముక పెరగడమే కాదు బలంగా తయారవుతూ ఉంటుంది. సుమారు పాతికేళ్ల వయసుకు అటూ ఇటూ రెండు, మూడేళ్ల తేడాతో ఎముక బలపడటం ఆగిపోతుంది. ఇది అందరిలో జరిగేదే. ఎముకలు క్యాల్షియంతో తయారవుతాయి. ఆ క్యాల్షియం సాంద్రత ఎంత ఎక్కువ ఉంటే ఎముకలు అంత బలంగా ఉంటాయి. క్యాల్షియం సాంద్రత తగ్గుతూ ఉంటే ఎముకల్లో సూక్ష్మ రంధ్రాలు ఏర్పడుతూ ఉంటాయి. అప్పుడు ఎముక స్పాంజ్‌లా మారిపోతుంది. కాబట్టి దీనిని ఆస్టియోపోరోసిస్ అని వైద్యులు పిలుస్తున్నారు. దీనిని బోలు వ్యాధి అని కూడా అంటారు. బోలు వ్యాధి వల్ల ఎముకలు పటుత్వం కోల్పోతాయి.

**ఆస్టియోపోరోసిస్ లక్షణాలు:**

ఎముకలు విరిగే వరకు తెలియదు.

వెన్నుపూస వంగిపోతుంది.

రోగి ఎత్తు తగ్గిపోతుంది.

బోలు వ్యాధికి కారణాలను బట్టి వైద్యులు దీనిని రెండు రకాలుగా పరిగణిస్తారు.

1. ప్రైమరీ ఆస్టియోపోరోసిస్
2. సెకండరీ ఆస్టియోపోరోసిస్

ప్రైమరీ ఆస్టియోపోరోసిస్


కొంతమంది రోగాల బారినపడినప్పుడు వాడిన మందుల ప్రభావం వల్ల క్యాల్షియాన్ని శరీరం సంగ్రహించలేదు. కొన్ని రోగాల బారినపడినప్పుడు హార్మోన్ల సమస్యలు వస్తాయి. వాటివల్ల ఎముకలు గుల్ల బారిపోతే దానిని 'ప్రైమరీ ఆస్టియోపోరోసిస్' అంటారు. ఇది ఎముకల ఫార్మేషన్ తగ్గిపోవడం, రిసాప్షన్ వల్ల వస్తుంది. ఈ ప్రైమరీ ఆస్టియోపోరోసిస్ వ్యాధిని రెండు రకాలు.. ఒకటి 'పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్', రెండోది 'ఫెనాయిల్ ఆస్టియోపొరోసిస్'.

**1. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్**

పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా బోలు వ్యాధి బారిన పడుతున్నారు. దీనిని మహిళలకు సాధారణంగా వచ్చే వ్యాధిగా వైద్యులు పరిగణిస్తున్నారు. మహిళల్లో రుతుస్రావం ఆగిపోయిన మహిళల్లో ఈస్ట్రోజన్ (స్త్రీ లింగ హార్మోన్స్) తగ్గిపోతుంది. హార్మోన్‌ల విడుదలలో జరిగే మార్పుల వల్ల బోన్ రిసాప్షన్‌కు గురవుతుంది. అప్పుడు ఎముకల్లోని క్యాల్షియం శరీరంలోకి చేరుతుంది. ఎముకల్లోని క్యాల్షియం సాంద్రత తగ్గుతుంది. అందువల్ల ఆస్టియోపోరోసిస్ బారినపడతారు. సాధారణంగా 50 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ విధమైన మార్పులు మొదలవుతాయి. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్ రోగిలో ఎలాంటి లక్షణాలు బయటపడవు. ఏదైన దెబ్బ తగిలినా లేదా కింద పడినా ఎముక విరగడం వల్ల ఈ వ్యాధి బయటపడుతుంది. కొంతమందిలో 45-50 ఏళ్ల మధ్య వయలోనే రుతుక్రమం ఆగిపోతుంది. మెనోపాజ్‌కు దగ్గరవుతున్న (రుతుక్రమానికి దూరమవుతున్న) మహిళల్లో ఎముకలు పటుత్వం కోల్పోయి, బలహీనమవుతాయి. మహిళలు 50 ఏళ్లకు ముందే మెనోపాజ్ దశకు చేరుకుంటే, పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్ కూడా ముందే వచ్చేస్తుంది.

# మేధావుల గొంతులో ఆర్బీఐ వెలక్కాయ

తెలంగాణలో మేధావులు అనబడేవారు ఏ విషయం గురించి ఏమంటారా అని సమాజం ఎదురుచూస్తుంటుంది. ఆ విధంగా, 2014-15 నుంచి 2023-24 మధ్య పదేండ్ల కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయమై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన హ్యాండ్‌బుక్‌లో కొద్దిరోజుల క్రితం పేర్కొన్న వివరాల గురించి వారు ఏమంటారోనని కూడా సమాజం ఆసక్తిగా ఎదురుచూస్తూనే ఉండి ఉంటుంది. కానీ, కనీసం ఇంతవరకైతే వారి నుంచి ఎటువంటి వ్యాఖ్యానాలు వినిపించలేదు. హ్యాండ్‌బుక్ చెప్పిన లెక్కలను ఇంకా పరిశీలిస్తున్నారో, లేక వారి మౌనానికి మరేదైనా కారణం ఉందో తెలియదు. "రిజర్వ్ బ్యాంక్ నివేదికపై మేధావుల అభిప్రాయాలను సమాజం తెలుసుకోవాలనుకోవటానికి సాధారణమైన ఆసక్తి మాత్రమే గాక ఒక ప్రత్యేక కారణం ఉన్నది. పైన పేర్కొన్న పదేండ్ల కాలంలో పాలించిన బీఆర్ఎస్ కాలంలో చాలా అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ చెప్తుండగా, జరిగిందంతా సర్వనాశనం, ఆర్థిక విధ్వంసం, అంతా అప్పుల కుప్ప, యాభై ఏండ్లు వెనుకకుపోవటమని కాంగ్రెస్ విమర్శిస్తూ వస్తున్నది. ప్రజల స్వానుభావాలు ఏమిటన్నది అట్లుంచితే, ఇటువంటి పరస్పర విరుద్ధ ప్రచారాలు వారిలో కొందరికి అయోమయాన్ని సృష్టించాయి. అట్లాంటి పరిస్థితి తలెత్తినప్పుడు, తటస్థులుగా, సమాజం పక్షాన నిలిచేవారిగా, స్వతంత్ర పరిశీలనలు చేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే బాధ్యత మేధావులు అనబడే వారిపై ఉంటుంది. తమ నుంచి సమాజం ఆశించేది అదే. ఆ పని చేయనప్పుడు వారి ఉనికికే అర్థం ఉండదు. లేదా వారు కపటపు మేధావులనే పేరు తెచ్చుకుంటారు. కనుక, మేధావి బృందాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, రిజర్వ్ బ్యాంక్ నివేదికపై రాగల రోజులలోనైనా తమ ఆలోచనలను వెల్లడించగలరని ప్రజలు ఆశిస్తారు. అయితే, గత పదేండ్లుగా వారి రికార్డులను గమనించినప్పుడు మాత్రం అటువంటి ఆశాభావం అంతగా కలగటం లేదు. ఈ మాట అనేందుకు కొన్ని కారణాలున్నాయి. మొదటిది, బ్యాంక్ వారు పదేండ్ల లెక్కలన్నింటిని క్రోడీకరించి హ్యాండ్‌బుక్ రూపంలో ఇప్పుడు ప్రకటించి ఉండవచ్చు. కానీ, ఆ వివరాలు ఇప్పుడు అకస్మాత్తుగా వెలుగులోకి వచ్చినవి కావు. జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలు ఆ కాలమంతా ఎప్పటికప్పుడు కండ్ల ఎదుట కనిపిస్తుండినవే. అప్పటి ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చినవే. అదిగాక, ఆర్బీఐ తరహాలోనే కేంద్ర ఆర్థిక శాఖ, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు, నీతి ఆయోగ్, పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలు, ప్రైవేట్ వ్యాపారసంస్థల సంఘాలు, వాటి ప్రముఖులు చెప్తూ వచ్చినవే. ఈ సమస్తం కూడా నిజం కాదని ఒకవేళ మేధావులు భావించి ఉంటే తమ వైపు నుంచి స్వతంత్ర పరిశీలనలు చేసి వాస్తవాలేమిటో ప్రజల ముందు ఉంచవచ్చు. వారికి ఒకవైపు పబ్లిక్ డొమెన్‌లో డేటా కుప్పలుతెప్పలుగా ఉంది. మరొకవైపు క్షేత్రస్థాయి పరిశీలనలకు గ్రామాలు, పట్టణాలు ఎదురుగా ఉన్నాయి. కానీ, వారు అటువంటివేమీ ఎప్పుడూ చేయలేదు. మేధావుల రికార్డు అంటున్నవాటిలో ఇది ఒక అంశం కాగా, వారు మరొక అడుగు ముందుకువెళ్లి కాంగ్రెస్ ఏమి చెప్తే అది తలపై మోసుకుంటూ అప్పటి ప్రభుత్వంపై నానా ప్రచారాలన్నీ చేశారు. సంక్షేమం అరకొర అన్నారు, అభివృద్ధి శూన్యమన్నారు అప్పులు భయంకరంగా పెరిగాయన్నారు. కొందరు మహాశయులైతే, పరిస్థితి ఇంతకన్న ఉమ్మడి రాష్ట్రంలో బాగుండేదని, తెలంగాణ రాకపోయినా బాగుండేదేమోనని అనేంతవరకు వెళ్లా రు. ఇటువంటి గ్యాంగ్‌లో ఎవరెవరున్నారో అందరికీ తెలిసిందే గనుక ఆ పేర్లు ఇక్కడ




రాయటం లేదు. మొత్తానికి ఇది రెండవ అంశం కాగా, ఈ బృందం మేధావులు గత ఎన్నికల్లో ఏకంగా కాం గ్రెస్ ప్రచార రథాలకు జెండాలూపే స్థాయికి పతనమయ్యారు. తమ తీరును తమ హక్కుల వేదికలకే చెందిన ఇతర ప్రముఖులు, సభ్యులు వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు. ఇది మూడవ అంశం. చివరిదైన నాల్గవ అంశం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంగా వారు తీసుకుంటూ వస్తున్న వైఖరి ఏమిటన్నది. వందరోజుల గడువుతో బాండ్ పేపర్లపై సంతకాలు చేసి ఇంటింటికీ తిరిగి పంచిన హామీల అమలు విషయంలో గాని, ఈ సరికి ఏడాది కాలం కూడా పూర్తయిన పరిస్థితిలో గాని, ఈ మధ్య కాలంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పింఛన్లు, విద్య, వైద్యరంగాలు, సంక్షేమ హాస్టళ్లు, మానవహక్కులు, హైడ్రా, గిరిజనుల భూములు, ఛప్పన్నారు ఇతర హామీలు, నిరంతరం అసత్యపు మాటలు, బుకాయింపుల వంటి విషయాలలో గాని వీరు అసలేమైనా మాట్లాడారా? మాట్లాడితే ఏమిటన్నది ప్రశ్న. వీటన్నింటిలో రెండే రెండు మాత్రం చూద్దాం. వంద రోజుల గడువు హామీల గురించి ఆ తర్వాత కొన్ని నెలలు గడిచిన మీదట ఈ బృందంలోని ఒక ప్రముఖుడిని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, తలదించుకుని నీళ్లు నములుతూ, వినిపించీ వినిపించని స్వరంతో, ఆర్థిక ఇబ్బందుల గురించి, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం గురించి మాట్లాడారు. అమలు చేయలేకపోవటానికి తన మేధావితనంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాకులు వెతికిపెట్టబూనారు. ఇక్కడ రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందంటూ ఎన్నికల సమయంలో హోరెత్తించిన ప్రస్తుత పాలకులకు వారి మద్దతుదారులైన ఈ మేధావులకు, వాటి అమలుకు నిధులు కష్టమని అప్పుడు తెలియలేదా? పోతే, అప్పుల భారమన్న ప్రచారమే అబద్ధమని ఇప్పుడు ఆర్బీఐ రిపోర్టుతో తేలుతున్నప్పుడు, ఏలినవారు దిక్కులు చూస్తుండవచ్చుగాని ఈ ఘనమైన మేధావులు ఏమంటారు? ఇక రెండవ ది నిరుద్యోగుల సమస్య. జరుగుతున్నదానిని అదే మేధావితో ప్రస్తావించగా అదేవిధంగా నేల చూపు లు చూస్తూ, ఇది ప్రమాదకరంగా ఉంది, ఏమవుతుందోనని నసుగుతారు. మరొక మేధావి, ఏమి జరుగుతుందో చూసి వచ్చే ఎన్నికల సమయంలో మాట్లాడతామంటారు! ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అసాధ్యమని వారికి ముందు తెలియదా? నిజాయితీ లేని వారిని అసలు మేధావులు అనవచ్చునా అనే మౌలికమైన సందేహాలు అట్లుంచితే, ప్రస్తుతం తెలంగాణ సమాజం ఎదుట గల రిజర్వ్ బ్యాంక్ హ్యాండ్ బుక్ గణాంకాల గురించి ఈ మేధావి గణాలు ఏమనేదీ వినాలని ఎంతో ఉత్సుకతగా ఉంది. అవి వారి గొంతులో పచ్చి వెలక్కాయ వలె మింగలేని, కక్కలేని విధంగా ఇరుక్కుని ఉన్నాయా? లేక , ఆ లెక్కలన్నీ తప్పంటూ తమ ప్రియమైన పార్టీని, ప్రభుత్వాన్ని ఏ విధంగా సమర్థించాలా అని మేధోమథనాలు చేస్తున్నారా? లేక కనీసం ఇప్పటికైనా నిజాయితీపరులుగా పరివర్తన చెంది తెలంగాణ ప్రజలకు నిజాలను చెప్తూ, తమ ఇంతకాలపు నిజాయితీరాహిత్యానికి క్షమాపణలు ప్రకటిస్తారా? ఆర్బీఐ నిర్ధారించిన వివరాలనేకం ఇదే పత్రిక లో ఈ శని, ఆది, సోమవారాలలో వెలువడినవే అయినందున, అవి ఇక్కడ మళ్లీ రాయవలసిన అవసరం ఉందని భావించటం లేదు. అయినప్పటికీ కొండగుర్తుల వలె రెండు మాటలు చెప్పుకోవాలంటే, ఏడు లక్షల కోట్ల అప్పులనేవి తప్పు లెక్క, అది మూడు లక్షల చిల్లర మాత్రమేనన్న వాస్తవంతో సహా అనేక విషయాలు, ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వపు సోకాల్డ్ శ్వేతపత్రంపై అసెంబ్లీ చర్చ సందర్భంగా మాజీ ఆర్థికమంత్రి హరీశ్‌రావు వెల్లడించినవే. అట్లా వివిధ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వాన సాధించిన అభివృద్ధి లెక్కలన్నింటికి కూడా బీరుపోని తీరులో ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ తన ఆమో ద ముద్రను వేసిందన్నది ఈ మేధావులు తమ రెండు కళ్ళూ తెరుచుకొని చూస్తారా? వంద రోజుల గడువు హామీల గురించి ఆ తర్వాత కొన్ని నెలలు గడిచిన మీదట ఈ బృందంలోని ఒక ప్రముఖుడిని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, తలదించుకుని నీళ్లు నములుతూ, వినిపించీ వినిపించని స్వరంతో, ఆర్థిక ఇబ్బందుల గురించి, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం గురించి మాట్లాడారు. అమలు చేయలేకపోవటానికి తన మేధావితనంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాకులు వెతికిపెట్టబూనారు.

# ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీ 'మార్పు' [illegible] తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డది. అందులో భాగమే తెలంగాణ అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణాన్ని, చార్మినార్‌ను తొలగించే ప్రయత్నం చేయడం. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తొలి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు [illegible] వేసింది. బోనాలు, బతుకమ్మ వంటి తెలంగాణ పండుగలకు ప్రాముఖ్యం ఇచ్చింది. అంతేకాదు, తెలంగాణ వంటలు సైతం [illegible] తెలంగాణ కట్టూ బొట్టు [illegible] హైదరాబాద్ అంటే మొదటగా [illegible] అలాంటి గోల్కొండ కోట మీద [illegible] జెండా రెపరెపలాడింది. ఉద్యమ [illegible] కోసం బయల్దేరితే ప్రజలు ఆయన [illegible] అన్ని రాజకీయ పార్టీలు 'జై తెలంగాణ' [illegible] పరిస్థితి నెలకొన్నది. ఆ సమయంలోనే [illegible] మేధావులు కలిసి 'తెలంగాణ తల్లి'ని రూపొందించారు. అయితే తెలంగాణ తల్లి తలపై కిరీటంతో పాటు ఒక చేతిలో మక్కజొన్న కంకి, మరో చేతిలో బతుకమ్మను ఏర్పాటుచేశారు. ఆ తల్లిని చూస్తే యువతలో రక్తం ఉరకలెత్తింది. ఆ తల్లి రూపం ఒక చైతన్య దీపికగా నాటి పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది. అలాంటి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం ప్రజలను ఏమార్చడమే. పైగా కొత్తగా రూపొందించిన తెలంగాణ తల్లి నుంచి తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మను వేరు చేయడం నిజంగా సిగ్గుచేటు. ఏ వ్యక్తి అయినా తమ తల్లిని గొప్పగా చూడాలనే తపిస్తాడు కానీ, హీనంగా చూడాలని కోరుకోడు. తల్లి వైభవంగా కనిపిస్తే ఆ కుటుంబం సుభిక్షంగా వర్ధిల్లుతున్నట్టే లెక్క. అట్లా ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలో పడేసింది. నేటి తెలంగాణ తల్లి పట్టుచీరలో కాకుండా ముతకచీరలో ఉన్నది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, తెలంగాణకు గర్వకారణమైన పోచంపల్లి, గద్వాల్ పట్టుచీరలు కట్టుకునే అర్హత మన తెలంగాణ తల్లికి లేదా? ఇది చేనేత పరిశ్రమలను, మన నేతన్నలను అవమానపరిచినట్టు కాదా? బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ప్రజలు ఆమోదించలేకపోతున్నారు. అంతేకాదు, 'జయ జయహే తెలంగాణ' పాటను ఒక ఆంధ్రా ప్రాంతానికి చెందిన సంగీత దర్శకుడితో, అది కూడా ఒక సినీ పాట తరహా రాష్ట్రగీతంగా ప్రకటించ దం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది లా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవాలు చూసిన తర్వాత తెలంగాణ ఆనవాళ్లు క్రమంగా కనపడకుండా పోతాయేమోనన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే విజయోత్సవాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం సంబురాలు చేసుకోవడమే విడ్డూరం అంటే, వేదికలపై గాయకులతో సినిమా పాటలు పాడించటం ఆంధ్రప్రదేశ్‌లోని రికార్డు డ్యాన్స్ సంప్రదాయాలను చూసినట్టే ఉన్నది. అంతేకాదు, ఈ సంబురాలు తెలంగాణ సంస్కృతిని అవమానించినట్టుగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ సమాజం జాగృతమై కాంగ్రెస్ నేతల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఉద్యమ సారథి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని వింత పోకడలకు పోతున్న సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆనవాళ్లను కనుమరుగు చేయడానికి ప్రయత్నిస్తున్నారనడంలో సందేహం లేదు. ఆయన పాలన తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం తెచ్చేలా ఉన్నది. తెలంగాణ ప్రజలు అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు మళ్లీ ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం వస్తుందేమో.

# ఇంకెన్నాళ్లు రైతుల నిర్బంధం?

చట్టం ముందు అందరూ సమానమే. ఈ సంగతి ఎన్నో న్యాయ పోరాటాల్లో నిగ్గుదేలిన సంగతి తెలిసిందే. కానీ, సమానత్వం అనేది చట్టానికి భాష్యం చెప్పే తీర్పరి వ్యవస్థ మీద కొంత, దానిని ప్రభావితం చేసే ప్రభుత్వ వ్యవస్థల మీద కొంత ఆధారపడి ఉంటుంది. ఆ రెండింటి ప్రభావంతో కొన్నిసార్లు హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా బెయిలు విషయంలో ఇది ప్రస్ఫుటంగా కనిపిస్తుంటుంది. నెలరోజులకు పైగా జైలులో మగ్గుతున్న లగచర్ల రైతుల విషయంలో ఈ వ్యత్యాసం మరోసారి మన ముందుకువచ్చింది. సర్కారు వెన్నుపోటు పొడిచిందనే ఆగ్రహంతో తిరగబడ్డందుకు నెల రోజులకు పైగా 24 మంది రైతులు కటకటాల వెనుక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న సంగతి తెలిసిందే. మొన్నకు మొన్న ఓ రైతు ఖైదీకి గుండెజబ్బు వస్తే పశువులను సంతకు తోలినట్టు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించిన దృశ్యం మనం మరచిపోలేం. నిర్బంధంలో వారు ఎదుర్కొంటున్న దుర్భర స్థితిని అది కండ్లకు కట్టింది. రైతులు తమ వద్దకు వచ్చిన అధికారులపై కోపం చూపారు. కానీ, అసలు సిసలు కారకులైన ప్రభుత్వ పెద్దలు మాత్రం తమ ఎజండాను తెరవెనుక నుంచి నడిపిస్తూనే ఉన్నారు. దాడి వల్ల సమస్య తీరకపోగా కేసులు మెడకు చుట్టుకొని రైతుల బతుకు నరకమైపోయింది. రైతుల కుటుంబాల పరిస్థితి ఎక్కే మెట్లు, దిగే మెట్లు అన్నట్టుగా తయారైంది. బెయిలు ఇవ్వడం తప్పనిసరి, జైలుకు పంపడం అనేది మినహాయింపుగా ఉండాలని సుప్రీంకోర్టు పదే పదే చెప్తున్నది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేసులోనూ, ప్రొఫెసర్ సాయిబాబా కేసులోనూ ఇదే సంగతిని పునరుల్లేఖించింది. ఈ లగచర్ల రైతుల బెయిలు కోసం ఎంతగా ప్రయత్నిస్తున్నా లభించడం లేదు. ప్రముఖులు ఇలా వెళ్లి అలా తిరిగివస్తారు. కానీ,



అమాయకులైన అన్నదాతలు మాత్రం దిక్కులేని పక్షుల్లా జైలు గోడల వెనుక దిగులుగా గడుపుతున్నారు. పలుకుబడి కలిగిన వ్యక్తులకు బెయిలు ఇవ్వడంపై ఎవరికీ అభ్యంతరం ఉండదు. లగచర్ల రైతులకు ఎందుకివ్వడం లేదు అనేదే ప్రశ్న. రైతులు కేసును తారుమారు చేస్తారా? నీరవ్ మోదీలా, విజయ్ మాల్యాలా దేశం విడిచి పారిపోతారా? ఊరు దాటితే ఒడ్డున పడ్డ చేపలే కదా.. పోలీస్ స్టేషన్లో, కోర్టులో ధాటిగా మాట్లాడనైనా మాట్లాడలేరు. రేపు న్యాయస్థానం విచారణ జరిపి ఏ శిక్ష వేసినా ఎవరూ కాదనలేరు. దేనికైనా ముందు చార్జిషీటు దాఖలు కావాలి. కానీ, ప్రభుత్వం కుంటిసాకులతో సాగదీత ధోరణి అనుసరిస్తున్నది. బలమైన ఆధారాలుంటే చార్జిషీటు ఎందుకు దాఖలు చేయరనే వాదనలూ వినిపిస్తున్నాయి. తన అభీష్టాన్ని ప్రశ్నించి, ప్రతిఘటించినందుకు వీలైనన్ని రోజులు రైతులను జైల్లోనే మగ్గబెట్టాలనే మంకుపట్టుతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇది ఏ మాత్రం క్షమార్హం కాదు. సామాజిక మాధ్యమాల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంతా సమానమే కానీ, కొంతమంది కొంచెం ఎక్కువ సమానమన్న వ్యంగ్యోక్తికి అద్దం పట్టేలా తయారైంది లగచర్ల రైతుల కేసు. సర్కారు ఇప్పటికైనా తన మొండి వైఖరి మార్చుకొని బెయిలుకు మోకాలడ్డు పెట్టడం మానుకోవాలి. తాను వ్యవహరిస్తున్నది సామాన్యులైన రైతులతోననే సోయి తెచ్చుకుంటే మంచిది.

# సోషల్ మీడియాకు మళ్లీ సంకెళ్లు




అద్దం అబద్ధం చెప్పదు. నీలోని లోపాలను ఉన్నవి ఉన్నట్టుగా చూపుతుంది. అలా చూపినందుకు అద్దాన్ని బద్దలు చేస్తానంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. అడ్డగోలు హామీలు, తిట్లు, ఒట్లతో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ మాట తప్పడం, మడమ తిప్పడం గమనిస్తున్న ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నారు. ఎగవేతలను ఎండగడుతున్నారు. చేతకాని, చేవలేని పాలనను కడిగిపారేస్తున్నారు. ఇది గిట్టని సర్కారు కేసులు, అరెస్టులతో వేధింపులకు తెగబడింది. అన్నం తింటున్నవారిని అరెస్టు చేసి తీసుకువెళ్లడం, పోలీసు స్టేషన్లలో గంటలకొద్దీ కూర్చోబెట్టడం వంటి చర్యలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. అయితే హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో ఈ అరాచకాలకు బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. రాజకీయ పోస్టులపై క్రిమినల్ కేసులు పెట్టరాదని హైకోర్టు ప్రభుత్వానికి గడ్డిపెట్టింది. గట్టిగా మందలించింది. ఈ తీర్పుతో నిజానికి ప్రభుత్వానికి జ్ఞానోదయం కావాలి. కానీ, ఇక్కడున్నది కాంగ్రెస్ సర్కారు. ఏకపార్టీ నియంతృత్వం అమల్లో ఉన్న దేశాల్లోనూ సాధ్యం కాని నిరంకుశాధికారం కోరుకోవడం వారి తీరు. కోర్టులు మొట్టికాయలు వేసినా, ప్రజలు ఛీ కొట్టినా జాన్తానై అంటున్నది సర్కారు. దొడ్డిదారిన వేధింపు మార్గాలు వెతుకుతున్నది. సర్కారు నుంచి వెలువడుతున్న సంకేతాలను బట్టి సైబర్ నేరాల నియంత్రణ పేరిట సోషల్ మీడియా వారియర్లపై రౌడీషీట్లు తెరవనున్నట్టు తెలుస్తున్నది. ఎమర్జెన్సీతో చేతులు కాల్చుకుని చెంపలు వేసుకున్న పార్టీకి నిజమైన జ్ఞానోదయం సాధ్యం కాదని గతంలో ఎన్నోసార్లు తేలిపోయింది. ఇప్పుడు మరోసారి అదే జరుగుతున్నది. సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, ఆర్థిక మోసాలు, అలవాటుగా చేసే నేరాలపై హిస్టరీ షీట్, సస్పెక్ట్ షీట్ తెరవాలని డీజీపీ నుంచి అన్ని పోలీసు స్టేషన్లకు ఉత్తర్వులు వెళ్లాయి. కానీ, దీని లక్ష్యం పైకి చెప్తున్నది కానే కాదు. సర్కారును నిలదీసే సామాజిక మాధ్యమాల పోస్టులకు సంకెళ్లు వేయాలనే మోసకారి ఎత్తుగడ తప్ప మరోటి కాదనేది స్పష్టం. ఎన్నికలకు ముందు రోష్టు పోస్టులతో యథేచ్ఛగా బురదజల్లిన పార్టీకి ఇప్పుడు ప్రశ్నించేవారు శత్రువులు కావడం విడ్డూరం.

సోషల్ మీడియా శక్తియుక్తులు అపారంగా విస్తరించిన రోజుల్లో మనం బతుకుతున్నాం. నిన్నకు నిన్న నేపాల్‌లో జరిగిన ప్రజా తిరుగుబాటు మూలంగా అక్కడి ప్రభుత్వమే కుప్పకూలింది. నాయకుల అవినీతి అందుకు మూలకారణమైనా బాంబుకు వత్తిని సమకూర్చింది మాత్రం సోషల్ మీడియా నిషేధమే. అంతకుముందు బంగ్లాదేశ్‌లో ప్రజా తిరుగుబాటును నడిపించింది సోషల్ మీడియానే. ఇంకొంచెం వెనక్కి వెళ్తే శ్రీలంకలో సర్కారును గద్దెదించింది సోషల్ మీడియా చైతన్యమే. చివరకు చైనాను ఉక్కుచట్రంలో బంధించి పరిపాలించే కమ్యూనిస్టు పార్టీ సైతం జడుసుకునేది సోషల్ మీడియాను చూసే. డిజిటల్ జనరేషన్ పవర్ ఏమిటో ప్రపంచానికి తెలిసిపోయింది. కానీ కల్లలతో, కపటనీతితో గద్దెనెక్కిన కాంగ్రెస్ మాత్రం పదేపదే కత్తిగడుతున్నది. ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని చూస్తే అసలే కుతకుత ఉడుకుతున్న ప్రజాగ్రహానికి ఆజ్యం పోసినట్టు అవుతుందని సర్కారు తెలుసుకోవడం మంచిది.

# చరిత్రను వొడిసిపట్టిన రచయిత!



తెలంగాణ సాహిత్య ప్రపంచం మరో అపూర్వమైన వ్యక్తిత్వాన్ని కోల్పోయింది. ప్రముఖ రచయిత, తెలంగాణవాది, సామాజిక పరిశోధకుడు కొంపల్లి వెంకట్‌గౌడ్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడవడం తెలంగాణ సాహిత్య, ఉద్యమ, సామాజిక చరిత్రలో తీరని లోటు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కొంపల్లి వెంకట్‌గౌడ్ తన జీవితాన్ని అంకితం చేశారు. తెలంగాణ తత్వం, ఉద్యమ చైతన్యం, సామాజిక బాధ్య త, ప్రజల ఆత్మగౌరవం, బడుగు వర్గాల సమస్యలను ఆయన రచనలు ప్రతిబింబించాయి. ఆయన రచనల్లోని ప్రతి అంశం సమాజంలో పరిపక్వతను తీసుకొచ్చింది. ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించింది. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితాన్ని, ఆయన అనుభవాలను 'వొడువని ముచ్చట'లో ప్రతిబింబించారు వెంకట్‌గౌడ్. తద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించి, స్వతంత్ర ఆలోచనాశక్తిని కలిగించి, సామాజిక బాధ్యతను గుర్తుచేశారు. ఈ గ్రంథం విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యమకారులకు మార్గదర్శకంగా నిలిచింది. జయశంకర్ సార్ సూత్రప్రాయ భావాలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన అవిరళ కృషి, ప్రజా సమస్యల పరిష్కారానికి చూపిన శ్రద్ధకు నిదర్శనం ఈ గ్రంథం. రాష్ట్రానికి చెందిన నీటిపారుదలరంగ నిపుణుడు, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ ఆర్.విద్యాసాగర్‌రావు ఆలోచనలను 'నీళ్ల ముచ్చట' పేరిట గ్రంథరూపమిచ్చారు వెంకట్‌గౌడ్. తద్వారా తెలంగాణ చరిత్రలో కొంపల్లి వెంకట్‌గౌడ్ స్థిరమైన స్థానాన్ని ఏర్పరుచుకున్నారు.

కొంపల్లి వెంకట్ గౌడ్ విరచిత 'సర్వాయి పాపన్న చరిత్ర' బడుగువర్గాల ఆత్మగౌరవాన్ని, రైతు ఉద్యమాల చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. గౌడన్నలకు సంబంధించిన సంఘటనలతో పాటు, తెలంగాణ గ్రామీణ ప్రజల కష్టాలు, సామాజిక అన్యాయాలు, ఉద్యమ చైతన్యాన్ని సాహిత్య రూపంలో తదుపరి తరాలకు అందించారాయన. కొంపల్లి వెంకట్ గౌడ్ రచనలు సాంకేతికంగా, పరిశోధనాత్మకంగా ఉంటాయి. ప్రతీ గ్రంథంలో నిజ జీవిత సంఘటనలకు ఆయన ప్రాధాన్యమిస్తారు. పాఠకులకు తాత్కాలిక వినోదం మాత్రమే కాకుండా ఆలోచనాత్మక తృప్తిని అందిస్తారు. తెలంగాణ ఉద్యమ చైతన్యం, ప్రజల ఆత్మగౌరవం, భూమి-నీటి సమస్యలు, గ్రామీణాభివృద్ధి, సామాజిక సమానత్వం, బడుగువర్గాల సమస్యలపై ఆయన రచనలు అవగాహన కల్పించాయి. ఈ రచనలు సమాజంలో మార్పునకు, ప్రజల సాధికారికతకు మూలస్తంభంగా నిలిచాయి. వెంకట్ గౌడ్ తుది శ్వాస విడిచినప్పటికీ ఆయన రచనలు, పరిశోధనలు తెలంగాణ సాహిత్య, సామాజిక, ఉద్యమ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. 'వొడువని ముచ్చట', 'నీళ్ల ముచ్చట', 'సర్వాయి పాపన్న చరిత్ర' వంటి గ్రంథాలు తెలంగాణ ప్రజల్లో సామాజిక భావాన్ని కలిగిస్తూనే, బాధ్యతను గుర్తుచేస్తాయి. వెంకట్ గౌడ్ జీవితం తెలంగాణ యువత, ఉద్యమకారులు, సాహితీ ప్రియులకు మార్గదర్శకం. ఆయన చూపిన దారిలో నడుస్తూ తెలంగాణ యువత సమాజంలో సాధికారత, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవాన్ని పెంపొందించాలి. కొంపల్లి వెంకట్ గౌడ్ మృతి తెలంగాణ సాహితీ లోకానికి, ప్రజలకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, తెలంగాణ సాహిత్య ప్రపంచం ఆయనను ఎల్లవేళలా స్మరించుకుంటుంది.

# ఈ కూరగాయను మీరు ఎప్పుడైనా చూశారా..?

## కనిపిస్తే మాత్రం విడిచిపెట్టకుండా తెచ్చుకోండి.. ఎందుకంటే..?

శమార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు లభిస్తుంటాయి. మనకు అందుబాటులో ఉండే రెగ్యులర్ కూరగాయలనే మనం తెచ్చుకుని వండి తింటుంటాం. అయితే కొన్ని సందర్భాల్లో మనం చిత్రాతిచిత్రమైన కూరగాయలను కూడా చూస్తుంటాం. అసలు వాటిని కూరగాయలు అంటారా, అవి ఏమిటి.. వాటిని ఎలా తినాలి..? అని కూడా సందేహిస్తుంటాం. కానీ అలాంటి కూరగాయల్లోనే అనేక పోషకాలు ఉంటాయి. వాటిని తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఇప్పుడు చెప్పబోయే కూరగాయ కూడా సరిగ్గా అలాంటిదే. అదే.. లింగాడ్. దీన్నే లింగడ్ అని, లుంగుడు కస్రోడ్ అని కూడా పిలుస్తారు. ఈ కూరగాయ చూసేందుకు చాలా చిత్రంగా ఉంటుంది. ఇది ఫెర్న్ జాతికి చెందిన మొక్క లాగా కనిపిస్తుంది. మన దేశంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఈ కూరగాయలను ఎక్కువగా పండిస్తారు. ఈ కూరగాయను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### మలబద్ధకానికి చెక్..

లింగాడ్ కూరగాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారించవచ్చు. ఈ కూరగాయల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రేచీకటిని తగ్గిస్తుంది. ఈ కూరగాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణశక్తిని మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్దకం తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

### రోగ నిరోధక వ్యవస్థకు..

లింగాడ్ కూరగాయల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు తగ్గిపోతాయి. ఈ కూరగాయలు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఈ కూరగాయల్లో అధికంగా ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ కూరగాయల్లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు సైతం ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి మేలు చేస్తాయి. ఈ కూరగాయల్లో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

### పోషకాలు అధికం..



100 గ్రాముల లింగాడ్ కూరగాయలను తింటే సుమారుగా 35 నుంచి 45 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 2 నుంచి 6 గ్రాములు, ఫైబర్ 4 గ్రాములు, విటమిన్లు ఎ, సి, బి విటమిన్లు, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి మినరల్స్ వీటిల్లో అధికంగా ఉంటాయి. లింగాడ్ కూరగాయలు మనకు సీజన్‌లోనే కనిపిస్తాయి. వర్షాకాలంలో మనం వీటిని మార్కెట్‌లో చూడవచ్చు. వీటిని వండే ముందు శుభ్రంగా కడిగి కట్ చేసి వండాల్సి ఉంటుంది. పూర్తిగా ఉడకని లేదా శుభ్రంగా కడగని లేదా పచ్చి లింగాడ్ కూరగాయలను తింటే విషంగా మారే ప్రమాదం ఉంటుంది. కొందరికి ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశాలు ఉంటాయి. ఈ కూరగాయలను రెగ్యులర్‌గా చేసుకునే కూరలు, వేపుళ్ల మాదిరిగా లేదా పచ్చళ్ల మాదిరిగా చేసుకుని తినవచ్చు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ వీటిని తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# పాల దిగుబడికి ఆవు మెదడులో ఇంప్లాంట్..

## రష్యాలో సంచలన ప్రయోగం



పాడి పరిశ్రమలో విప్లవాత్మక మార్పుల కోసం సరికొత్త అడుగు పాడి పరిశ్రమలో పాల దిగుబడిని పెంచేందుకు రష్యాకు చెందిన 'నీరీ' అనే సాంకేతిక సంస్థ ప్రపంచంలోనే మొదటిసారిగా ఆవు మెదడులో న్యూరో ఇంప్లాంట్లను అమర్చింది. పాల ఉత్పత్తి పెంచేందుకు ఉన్న ఇతర పద్ధతులు ఫలించనప్పుడు, ఇలాంటి విప్లవాత్మక పరిష్కారం దిశగా అడుగులు వేయడం సంచలనం సృష్టిస్తోంది. 'నీరీ' గత నెలలో ఐదు ఆవులకు శస్త్రచికిత్సలు నిర్వహించి వాటి మెదడులో ఈ ప్రత్యేక పరికరాలను అమర్చింది. ఆవుల తల వెనుక ఒక స్టిమ్యులేటర్‌ను, మెదడు లోపలికి చొచ్చుకుపోయేలా కొన్ని ఎలక్ట్రోడ్లను అమర్చారు. ఆకలి, ఒత్తిడి, పునరుత్పత్తి వంటి వాటికి కారణమయ్యే మెదడులోని భాగాలను ఈ పరికరాల ద్వారా విద్యుత్తు ప్రేరణలతో ఉద్దీపన చేయవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆశ్చర్యకరంగా, ఈ ఆవులకు శస్త్రచికిత్స జరిగే సమయంలో స్పృహ ఉండటం గమనార్హం. అయినా అవి ఎటువంటి ప్రతికూల ప్రభావాలు లేకుండానే మళ్లీ పాల ఉత్పత్తి ప్రక్రియలోకి వచ్చేశాయి. అధికారిక డాటా ఇంకా విడుదల కానప్పటికీ, ఈ ఇంప్లాంట్ల వల్ల ఆవుల పాల దిగుబడి మెరుగుపడిందని 'నీరీ' పేర్కొంది. ఈ న్యూరో ఇంప్లాంట్ మెదడు ఉద్దీపన వంటి పూర్తిగా కొత్త విధానాలు, పాడి పరిశ్రమలో గణనీయమైన మార్పు తీసుకొస్తాయని భావిస్తున్నారు.

# పింక్ సాల్ట్ వైట్ సాల్ట్..

## ఇందులో ఆరోగ్యానికి ఏది మంచిది..?



రెండింటికీ వాటి ప్రయోజనాలు, అప్రయోజనాలు ఉన్నాయి. మీరు అయోడిన్ కోరుకుంటే సాధారణ ఉప్పు సరైనది. మీరు సహజ ఖనిజాలు, వేరే రుచిని కోరుకుంటే మీరు పింక్ సాల్ట్‌ను తీసుకోవచ్చు. కానీ ఒకటి గుర్తుంచుకోండి.. ఏదైనా ఉప్పును అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం.. ఉప్పు మన ఆహారంలో ఒక ముఖ్యమైన భాగం. కూరగాయలు వండడానికి అయినా, సలాడ్‌లో చేర్చుకోవడానికి అయినా లేదా ఫ్రెంచ్ ఫ్రైస్ రుచిని పెంచడానికి అయినా ఉప్పును ప్రతిదానిలో ఉపయోగిస్తారు. కానీ అదనపు ఉప్పు అంటే అదనపు సోడియం ఆరోగ్యానికి హానికరం. ఎక్కువ సోడియం తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. అందుకే సాధారణ ఉప్పు కంటే పింక్ సాల్ట్ మంచిదా? తెలుసుకుందాం.

### పింక్ సాల్ట్ అంటే ఏమిటి?

పింక్ సాల్ట్‌ను హిమాలయన్ సాల్ట్ అని కూడా అంటారు. ఈ ఉప్పును హిమాలయాలకు సమీపంలోని గనుల నుండి తీస్తారు. దాని గులాబీ రంగుకు కారణం దానిలో ఉండే ఐరన్ ఆక్సైడ్ వంటి ఖనిజాలు. పోషకాహార నిపుణురాలు హరిప్రియ ఎన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఉప్పు ఎక్కువగా ప్రాసెస్ చేయరు. అందుకే ఇది మరింత సహజమైనదిగా పరిగణిస్తారు.

### సాధారణ ఉప్పు అంటే ఏమిటి?

సాధారణ ఉప్పు లేదా టేబుల్ సాల్ట్ సాధారణంగా ఉపయోగించే ఉప్పు. దీనిని ప్రాసెసింగ్ ద్వారా తయారు చేస్తారు. దీనిలో చాలా ఖనిజాలు తొలగిస్తారు. దీనికి యాంటీ-కేకింగ్ ఏజెంట్లు కూడా జోడిస్తారు.  ప్రకారం, ఒక టీస్పూన్ సాధారణ ఉప్పులో దాదాపు 2400  సోడియం ఉంటుంది. అయితే %ఖూ ఖీణూ% రోజుకు 2300  కంటే తక్కువ సోడియం తీసుకోవాలని సిఫార్సు చేస్తుంది.

### పింక్ సాల్ట్ -సాధారణ ఉప్పు మధ్య తేడా ఏంటి?

రెండూ ప్రధానంగా సోడియం క్లోరైడ్‌తో కూడి ఉంటాయి. పింక్ సాల్ట్‌లో 84-98 శాతం, సాధారణ ఉప్పులో 97-99 శాతం ఉంటాయి. రెండింటినీ ఆహార రుచిని పెంచడానికి, ఆహారాన్ని నిల్వ చేయడానికి ఉపయోగిస్తారు. రెండింటినీ అధికంగా తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.

### తేడా ఏమిటి?

**మూలం:** సముద్రపు నీరు లేదా ల్యాండ్ మైన్‌లను ప్రాసెస్ చేయడం ద్వారా సాధారణ ఉప్పును తయారు చేస్తారు. అయితే పింక్ సాల్ట్‌ను హిమాలయాలకు సమీపంలోని ఉప్పు గనుల నుండి తయారు చేస్తారు.

**ప్రాసెసింగ్:** సాధారణ ఉప్పు మరింత శుద్ధి చేస్తారు. దానికి అయోడిన్ జోడిస్తారు. పింక్ సాల్ట్ సహజమైనది. అలాగే శుద్ధి చేయరు.

**ఖనిజాలు:** పింక్ సాల్ట్‌లో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి 84 కంటే ఎక్కువ ఖనిజాలు ఉన్నాయి (ఫుడ్స్ జర్నల్ ప్రకారం సమాచారం).

**రంగు, ఆకృతి:** సాధారణ ఉప్పు తెల్లగా, సన్నగా ఉంటుంది. అయితే గులాబీ ఉప్పు పింక్ కలర్‌లో ఉంటుంది. మరి సన్నగా కాకుండా కొంత దొడ్డుగా ఉంటుంది.

**రుచి:** సాధారణ ఉప్పు ఎక్కువ ఉప్పగా ఉంటుంది. అదే పింక్ సాల్ట్‌లో ఉప్పు తేలికపాటి , ఖనిజ రుచిని కలిగి ఉంటుంది.

ఆరోగ్య ప్రయోజనాలు: క్రమం తప్పకుండా ఉప్పు తీసుకోవడం వల్ల అయోడిన్ లోపాన్ని నివారించవచ్చు. పింక్ సాల్ట్ హైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌కు సహాయపడుతుంది.

### ఇందులో ఏ ఉప్పు తీసుకోవాలి?

రెండింటికీ వాటి ప్రయోజనాలు, అప్రయోజనాలు ఉన్నాయి. మీరు అయోడిన్ కోరుకుంటే సాధారణ ఉప్పు సరైనది. మీరు సహజ ఖనిజాలు, వేరే రుచిని కోరుకుంటే మీరు పింక్ సాల్ట్‌ను తీసుకోవచ్చు. కానీ ఒకటి గుర్తుంచుకోండి.. ఏదైనా ఉప్పును అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం.



# ఇంటి ముందు బొప్పాయి చెట్టు ఉంటే ఏమౌతుందో తెలుసా..?

## అశుభానికి శ్రీకారం అక్కడి నుంచే..!

హిందూ మతంలో వాస్తుకు అత్యంత ప్రాధాన్యనిస్తారు. ఇల్లు ఏ దిక్కున నిర్మించుకోవాలి. ఇంట్లో ఏ వస్తువు ఎక్కడ పెట్టాలి. ఇంటి ప్రవేశ ద్వారాం, గేట్ ఎలా ఉండాలి..? ఇంటి ముందు ఎలాంటి మొక్కలు, చెట్లు పెంచుకోవాలి. వాస్తు ప్రకారం ఇంటి ఆవరణలో ఎలాంటి మొక్కలు పెంచుకోవాలి.. ఎలాంటి చెట్లు నాటుకోవాలి.? వంటి అనేక అంశాలు వాస్తులో ప్రస్తావించారు. అయితే, ఇంటి ఆవరణలో బొప్పాయి చెట్టు పెడితే ఏమౌతుందో తెలుసా...? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే.. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ తమకు ఉన్న స్థలంలోనే ఏదో ఒక పూలు, పండ్ల చెట్లను పెంచుతున్నారు. ఇది మంచి అలవాటు. కానీ, మీరు మీ ఇంటి ఆవరణలో పెంచే చెట్లు, మొక్కలు మీ ఇంటి వాస్తును ప్రభావితం చేస్తాయని మీకు తెలుసా..? కొన్ని రకాల మొక్కలు ఇంటి ఆవరణలో పెంచటం వల్ల ప్రతికూల ఫలితాలను కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటిదే బొప్పాయి కూడా ఒకటి.. వాస్తు శాస్త్రం ప్రకారం.. బొప్పాయి చెట్టు ఇంటి ముందు ఉండటం మంచిది కాదని చెబుతారు. ఇంటి ముందు బొప్పాయి చెట్టు పొరపాటున పెరిగినా కూడా దాన్ని వెంటనే పీకి మరో చోట నాటాలని వాస్తు శాస్త్రనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే.. ఇంటి ముందు బొప్పాయి చెట్టు ఉండటం వల్ల మీరు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొవాల్సి ఉంటుందని వాస్తుశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఇంటి ముందు బొప్పాయి చెట్టు పెంచటం వల్ల ఆ ఇంట్లో ప్రశాంతత, సంతోషాలు దూరం అవుతాయని అంటున్నారు. అందుకే ఇంటి ముందు బొప్పాయి చెట్టును నాటకూడదని చెబుతుంటారు. వాస్తు ప్రకారం.. ఇంటి చుట్టు ముట్టూ కూడా బొప్పాయి చెట్టును నాటకూడదని అంటున్నారు. ఎందుకంటే బొప్పాయి చెట్టు అశుభానికి సంకేతంగా భావిస్తారు. ఇంటి ఆవరణలో బొప్పాయి మొక్కను నాటితే ఇంట్లో ఎప్పుడూ డబ్బు కష్టాలు వెంటాడుతాయని చెబుతున్నారు  అంతేకాదు, ఇంట్లో ఎప్పుడూ గొడవలు, చికాకులు కలుగుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి చెట్టు పూర్వీకుల నివాసంగా భావిస్తారు. అందుకే ఈ చెట్టును ఇంటి దగ్గర, ఇంటి ముందు నాటకూడదని అంటున్నారు. ఇంటి ముందు, ఆవరణలో బొప్పాయి చెట్టు ఉండటం వల్ల పిల్లలకు ఎప్పుడూ బాధలు, కష్టాలు వస్తాయని అంటున్నారు. అందుకే ఇంటి ముందు బొప్పాయి చెట్టును నాటడం మంచిది కాదని చెబుతున్నారు.

# పండక్కి ఊరెళ్తున్నారా..? అయితే ఈ గుడ్‌న్యూస్ మీకే!



సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే వారికి దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. పండగ రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నుండి ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికుల కోసం పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విశాఖపట్నం-చర్లపల్లి, అనకాపల్లి-వికారాబాద్ మధ్య నడిచే ఈ రైళ్లకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. %సంక్రాంతి పండగకు నగరాల్లో ఉండే జనం సొంతూళ్లకు వెళ్తారు. కుటుంబ సభ్యులతో కలిసి పండగను చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వేల సంఖ్యలో ఆంధ్రాకు జనం తరలివెళ్తారు. తెలంగాణలో కంటే ఆంధ్రాలో సంక్రాంతి మరింత బాగా జరుపుకుంటారు. ఆంధ్రా వాసులకు సంక్రాంతి ఎంత పెద్ద పండగో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కోడి పందెలు, పిండి వంటలు, ముగ్గులు, చుట్టాలు, కొత్త అల్లుళ్లతో ఇళ్లన్ని కళకళలాడుతూ ఉంటాయి. అంతటి ప్రముఖ్యత ఉన్న పండగ కనుక దాదాపు ?ప్రతి ఒక్కరు వారి స్వగ్రామాలకు వెళ్తారు. సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నగరం దాదాపు సగం ఖాళీ అయిపోతుంది. అయితే పండక్కి ఇంటి వెళ్లడం ఎంత సంతోషకరమైన విషయమో.. ప్రయాణం అంత దారుణంగా ఉంటుంది. ముఖ్యంగా రైల్వే రిజర్వేషన్ దొరకడం చాలా కష్టం. చాలా మంది నెలల ముందుగానే తమ టిక్కెట్లు రిజర్వ్ చేసుకొని ఉంటారు. ఎప్పటిలాగే ఈసారి కూడా పండగ రద్దీ తీవ్ర ఉంటుందని గ్రహించిన సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. పండగ కోసం ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించిన ఎస్‌సీఆర్.. తాజాగా మరో మూడు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.. రైలు నంబర్ 08511 విశాఖపట్నం టూ చర్లపల్లి సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి మరోసటి రోజు ఉదయం 08.15 గంటలకు చేరుకుంటుంది. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో నడవనుంది. రైలు నంబర్ 08512 చర్లపల్లి టూ విశాఖపట్నం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. జనవరి 11, 13, 18, 20 తేదీల్లో నడవనుంది. రైలు నంబర్ 07416 అనకాపల్లి టూ వికారాబాద్ రాత్రి 9.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 12.30 గంటలకు చేరుకుంటుంది. జనవరి 18న నడవనుంది. రైలు నెం. 08511/08512 విశాఖపట్నం చర్లపల్లి విశాఖపట్నం ప్రత్యేక రైళు ‚ దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, అనపర్తి, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతాయి. రైలు నెం.07416 అనకాపల్లి వికారాబాద్ స్పెషల్ రైళు ‚ ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, రాయనపాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో 2%ూజ, 3ూజ%, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. టిక్కెట్ బుకింగ్ డిసెంబర్ 31 (బుధవారం) ఉదయం 8 గంటలకు ఓపెన్ అవుతుంది.

# బంగారం ధరలపై ఊరటనిచ్చే న్యూస్.. కొద్ది రోజుల్లో మరింత తగ్గుతాయా..?











బంగారం ధరలు గత కొద్దిరోజులుగా భారీగా కుప్పకూలుతూ వస్తోన్నాయి. దీంతో రానున్న రోజుల్లో మరింతగా పతనమవుతాయా అనే చర్చ నడుస్తోంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. దీని వెనుక అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అవేంటో చూద్దాం

గత వారంలో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఈ వారంలో శాంతించాయి. ఈ వారం నుంచి బంగారం ధరలు భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. నూతన సంవత్సరం వేళ పసిడి ధరలు కుప్పకూలడం కొనుగోలుదారులకు ఊరటనిస్తోంది. ధర తగ్గుతుండటంతో బంగారం కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

**1 / 5**

బంగారం ధర 1.7 శాతం తగ్గగా.. వెండి ధరలు 3 శాతానికిపైగా ధమాల్ అయ్యాయి. అయితే మొన్నటిపెరుగుతూ వచ్చిన ధరలు ఉన్నట్లుండి ఒక్కసారిగా డౌన్ అవ్వడం వెనుక కారణాలు ఏంటనే చర్చ జరుగుతోంది. ఇందుకు అంతర్జాతీయంగా అనేక రీజన్స్ ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కొన్ని సంఘటనలే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

**2 / 5**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. దీంతో ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగిసిపోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. శాంతి ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించడంతో పాటు త్వరలో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ముగిసిపోతుందనే చర్చ నడుస్తోంది. ధరల తగ్గుదలకు ఇదొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

**3 / 5**

ఇక డిసెంబర్ 31న విడుదల కానున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ మీటింగ్ మినిట్స్ కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించే అవకాశముందని గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. దీనిపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్న క్రమంలో గోల్డ్, వెండి రేట్లు తగ్గుముఖం పడుతున్నాయి.

**4 / 5**

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఎండ్ కార్డ్ పడితే బంగారం ధరలు భారీగా పడిపోనున్నాయి. అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సమయంలో పెట్టుబడిదారులు బంగారంలో ఎక్కువ పెట్టుబడులు పెడతారు. దీని వల్ల బంగారం రేట్లు పెరుగుతాయి.

# కేవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం..




పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి బ్యాంకులకు పోటీగా పోస్టల్ శాఖ ప్రజలకు లాభం చేకూర్చేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా పోస్టాఫీసులో ఓ ప్రమాద బీమా ప్లాన్ అందుబాటులో ఉంది. ఇందులో మీరు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. కవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం.. పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి ప్రజలు తమ డబ్బులను పొదుపు చేసుకునేందుకు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో అనేక స్కీమ్ర్లు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నాయి. వీటి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయంతో పొందవచ్చు. దీంతో పాటు వీటిల్లో పెట్టే పెట్టుబడికి 100 శాతం భద్రత ఉంటుంది. ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో ఉన్నప్పటికీ చాలామందికి తెలియక ఉపయోగించుకోరు. ఈ స్కీమ్స్ గురించి ప్రజలకు బ్యాంకులు, పోస్టాఫీసులు విస్తృతంగా ప్రచారం చేయకపోవడంతో ప్రజలను అవగాహన ఉండటం లేదు. పోస్టాఫీస్‌లో సామాన్య ప్రజల కోసం అద్భుత ప్రమాద బీమా పథకం ఒకటి అందుబాటులో ఉంది. దీని ప్రయోజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**వ్యక్తిగత ప్రమాద బీమా పథకం**

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. హెల్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాల్లో మొత్తం 3 పథకాలను అందిస్తుంది. టాటా ఏఐజీ, బజాజ్ అలియాంజ్ సంస్థలతో భాగస్వామ్యంతో ఈ ప్లాన్లు అమలు చేస్తోంది. 16 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఈ పథకంలో చేరడానికి అర్హులు. సంవత్సరానికి ఒకేసారి ప్రీమియం చెల్లించే వెసులుబాటు ఉంది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజీ ఇందులో పొందవచ్చు. ఒక వ్యక్తికి రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షల వరకు బీమా కవరేజ్ లభిస్తుంది. వాహనాల డ్రైవర్లు, గిగ్ వర్కర్లకు ఈ ప్రమాద బీమా ప్లాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

**హెల్త్ ప్లస్ ఆప్షన్ 1**

ఈ ప్లాన్ రూ.5 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదశాత్తూ మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినా కుటుంబానికి పూర్తి సాయం అందుతుంది. దీనికి వార్షిక ప్రీమియం రూ.355 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

**హెల్త్ ప్లస్ ఆప్షన్ 2**

ఈ ప్లాన్ తీసుకున్న వ్యక్తికి రూ.10 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. వార్షిక ప్రీమియం రూ.555 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. బీమా తీసుకున్న వ్యక్తి మరణిస్తే కుటుంబానికి రూ.10 లక్షలు అందుతుంది. ఇక హెల్త్ ప్లస్ ఆప్షన్ 3 ఎంచుకుంటే రూ.15 లక్షల బీమా అందుతుంది. దీని ప్రీమియం రూ.755గా ఉంది.

**ఎలా తీసుకోవాలి..?**

మీ దగ్గర్లోని పోస్టాఫీసుల ద్వారా ఈ పాలసీ తీసుకోవచ్చు. ఇక ఇక పోస్టల్ శాఖ సేవింగ్ అకౌంట్ ఉన్నవారు ఇండియన్ పోస్ట్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక పోస్టల్ శాఖ ఉద్యోగిని సంప్రదించి కూడా పాలసీ తీసుకోవచ్చు.

# యూపీఐ యాప్స్ వాడేవారికి బ్యాడ్ న్యూస్.. త్వరలో మారనున్న రూల్స్.. బాదుడే బాదుడు




యూపీఐ యాప్స్ వాడేవారికి బ్యాడ్‌న్యూస్. యూపీఐ లావాదేవీలను పర్యవేక్షించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలోనే కొత్త రూల్స్‌ను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. యూపీఐ ట్రాన్సాక్షన్లలో మోసాలను అరికట్టే దిశగా కొన్ని రూల్స్‌ను తీసుకొచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. వాటి వివరాలు ఇలా.. డిజిటల్ లావాదేవీలు సులువుగా నిర్వహించుకునేందుకు ప్రతీఒక్కరూ యూపీఐ యాప్‌లు వాడుతున్నారు. బ్యాంకులు కూడా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కస్టమర్లను ప్రోత్సహిస్తున్నాయి. బ్యాంకులు తమ డిజిటల్ ఫ్లాట్‌ఫామ్స్‌లో యూపీఐ ద్వారా పేమెంట్స్ చేసే ఆప్షన్ తీసుకురాగా.. ఇక మార్కెట్లో గూగుల్ పే, ఫోన్ పే, క్రెడ్, పేటీఎం అమెజాన్ పే, మొబిక్విక్ లాంటి అనేక యాప్స్ సర్వీసులు అందిస్తున్నాయి. బ్యాంకింగ్ యాప్స్ కంటే ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం లాంటి యాప్స్‌నే ఎక్కువమంది వాడుతున్నారు. దేశంలో ప్రతీ ఏడాది యూపీఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి. దీంతో యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఆర్బీఐ ఆదేశాలతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(%చీూజ×%) పలు మార్పులు తీసుకొస్తోంది. త్వరలో మరికొన్ని మార్పులను అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. వాటి గురించి తెలుసుకుందాం.

**రానున్న కొత్త నియమాలు ఇవే**

ప్రస్తుతం యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. క్రెడిట్ కార్డు ద్వారా చేసే పేమెంట్స్‌కు మాత్రమే ఛార్జీలు వసూలు చేస్తున్నారు. భవిష్యత్తులో డెబిట్ కార్డు, బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డుల ద్వారా చేసే లావాదేవీలకు ఛార్జించే విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. రూ.2 వేలకు మంచి చేసే లావేదేవీలపై ఛార్జీలు విధించనున్నారని తెలుస్తోంది. అయితే ఛార్జీలు తక్కువగా ఉండే ఛాన్స్ ఉంది. కొత్త ఏడాదిలో ఈ నిర్ణయాన్ని అమల్లోకి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఇది అమల్లోకి వస్తే యూపీఐ వినియోగదారులపై భారం పడనుంది

**ఓటీపీ వెరిఫికేషన్**

రూ.50 వేలపైన చేసే లావాదేవీలకు ఓటీపీ ధృవీకరణ తప్పనిసరి చేయనున్నారు. ప్రస్తుతం మనం యూపీఐ పిన్ ఎంటర్ చేసి లావాదేవీలు చేసుకుంటున్నాం. కానీ మోసపూరిత లావాదేవీలను అరికట్టేందుకు రూ.50 వేలకు మించి చేసే ట్రాన్సక్షన్లకు ఓటీపీ వెరిఫై చేయాల్సి ఉంటుంది. దీని వల్ల యూపీఐ ఫ్లాట్‌ఫామ్స్‌లో పెద్ద మొత్తంలో లావాదేవీలు జరుపాలంటే ఓటీపీ ధృవీకరించాల్సి ఉంటుంది.

# సడెన్‌గా మారిన బంగారం ధరలు.. ఒక్కసారిగా రూ.6 వేలు డౌన్.. రేట్లు ఇప్పుడిలా..




బంగారం ధరలు మెల్లమెల్లగా శాంతిస్తున్నాయి. మొన్నటివరకు పెరగ్గా.. ఈ వారంలో తగ్గుతూ వస్తున్నాయి. న్యూ ఇయర్ వస్తుండటంతో బంగారం కొనుగోలు చేయలనుకునేవారికి ఇది శుభపరిణామం. ఇక సంక్రాంతి వస్తుండటంతో గోల్డ్ కొనుగోలు చేసేవారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రస్తుతం రేట్లు ఇలా.. గత కొద్దిరోజులుగా భారీగా పెరుగుతూ వస్తోన్న బంగారం ధరలు ఒక్కసారి కుప్పకూలాయి. సోమవారం నుంచి వరుసగా భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. రోజురోజుకు గోల్డ్, వెండి రేట్లు డౌన్ అవుతూ వస్తోన్నాయి. గత వారంలో భారీగా పెరిగిన ధరలు.. ఈ వారంలో ఒక్కసారిగా ధమాల్ అవ్వుతుండటంతో కొనుగోలుదారులకు ఊరట కలిగినట్లయింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగియనుందనే వార్తలతో బంగారం రేట్లు తగ్గుముఖం పడుతూ వస్తోన్నాయి. ఈ వారంలో మరింతగా బంగారం ధరలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**రెండు రోజుల్లో రూ.6 వేల పతనం**

సోమవారం, మంగళవారం వరుసగా రెండు రోజులు బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. రెండు రోజుల్లో బంగారం రేటు ఏకంగా రూ.6 వేలు పడిపోయింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ఫ్యూర్ గోల్డ్ ప్రస్తుతం రూ.1,36,200 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.5700 ఈ రెండు రోజుల్లో తగ్గింది. దీంతో ప్రస్తుతం రూ.1,24,850 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.5450 తగ్గగా.. ప్రస్తుతం రూ. 1,37,460 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధరపై రూ.5 వేలు తగ్గింది. దీంతో ప్రస్తుతం దీని ధర రూ.1,26,000 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం రూ.1,36,350 వద్ద కొనసాగుతుండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,25,000గా ఉంది.

# జస్ట్ మూడు నిమిషాల్లోనే ఆర్టీసీ టికెట్ బుకింగ్.. వాట్సప్‌లో ఈ ఒక్క నెంబర్ ఉంటే చాలు..



జస్ట్ మూడే మూడు నిమిషాల్లో మీరు వాట్సప్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుక్ చేసుకోవచ్చు. టికెట్ కోసం రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వేరే వెబ్‌సైట్లు ఏమీ ఓపెన్ చేయాల్సిన అవసరం కూడా లేదు. మీరు రోజూ వాడే వాట్సప్ ద్వారా ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకోండిలా.. ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుక్ చేసుకోవాలంటే బస్టాండ్లలోని రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ గంటల కొద్ది క్యూలైన్లలో వెయిట్ చేయాల్సి వచ్చేది. ఆ తర్వాత టెక్నాలజీని ఆర్టీసీ అందుబాటులోకి తీసుకురావడంతో ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు బుక్ చేసుకునేందుకు ఆర్టీసీ వెబ్‌సైట్‌నే కాకుండా అబీ బస్, రెడ్ బస్ లాంటి అనేక ఫ్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా నిమిషాల్లోనే ఏ బస్సులో అయినా టికెట్ బుక్ చేసుకుని ప్రయాణం చేయవచ్చు. ప్రయాణానికి 60 రోజుల ముందుగానే మీరు టికెట్ బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు వేరే వేరే వెబ్‌సైట్లు ఓపెన్ చేయకుండానే వాట్సప్ ద్వారా సింపుల్‌గా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

**వాట్సప్ ద్వారా టికెట్ బుక్ చేసుకోండిలా..**

ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీని ద్వారా ప్రజలు వాట్సప్ ద్వారానే అన్నీ ప్రభుత్వ సేవలు ఈజీగా పొందవచ్చు. ప్రభుత్వ ధృవీకరణ పత్రాలతో పాటు దేవాలయాల్లో దర్శన టికెట్లు, పర్యాటక ప్రదేశాల ఎంట్రీ టికెట్లు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారానే పేమెంట్ చేసి ఆర్టీసీ బస్సుల్లో అత్యంత సులువుగా రిజర్వేషన్ చేసుకోవచ్చు. కేవలం మూడు నిమిషాల్లోనే టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు.

**ఎలానో చూడండి**

మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 మీ ఫోన్‌లో సేవ్ చేసుకోండి %-% ఫోన్‌లో వాట్సప్ ఓపెన్ చేసి ఆ నెంబర్‌కు హాయ్ అని మెస్సేజ్ పెట్టండి -ఆర్టీసీ సేవలను ఎంచుకుని టికెట్ బుకింగ్ ఆప్షన్ ఎంచుకోండి -ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారనే వివరాలు ఎంటర్ చేయండి -ప్రయాణం తేదీని సెలక్ట్ చేసుకోండి -బస్సు, సీటును ఎంచుకుని పేమెంట్ చేయండి -బుకింగ్ వివరాలు మీకు వాట్సప్ మెస్సేజ్ ద్వారా అందుతాయి -ఆ వివరాలు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు

# ఇది దేశంలోనే అత్యంత చౌకైన ఆటోమేటిక్ 7-సీటర్ కారు.. బెస్ట్ మైలేజీ



తక్కువ ధరల్లో లభించే ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, %ూదీూ, జుదీణ%లను కలిగి ఉంది. అంతేకాదు ఇది మారుతి ఎర్టిగా, కియా కారెన్స్, మహీంద్రా బొలెరో నియో, మారుతి ఈకో కార్లలతో పోటీపడుతుంది. బడ్జెట్‌లో 7-సీటర్.. మీరు నగర డ్రైవింగ్ కోసం సరసమైన, సౌకర్యవంతమైన ఏడు సీట్ల ఆటోమేటిక్ కారు కోసం చూస్తున్నట్లయితే, రెనాల్ట్ ట్రైబర్ మంచి ఎంపిక కావచ్చు. ఇది ప్రస్తుతం భారతదేశంలో అత్యంత సరసమైన 7 సీట్ల ఆటోమేటిక్ %వీూఎ%గా పరిగణిస్తున్నారు. దీని తక్కువ ధర, మంచి ఇంధన ఆర్థిక వ్యవస్థ, సులభమైన డ్రైవింగ్ చిన్న, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప ఎంపికగా నిలుస్తాయి. దీని ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ముఖ్యంగా నగర ట్రాఫిక్‌లో సహాయపడుతుంది. దీని లక్షణాలను పరిశీలిద్దాం.

రెనాల్ట్ ట్రైబర్ ధర ఎందుకు తక్కువగా ఉంది?

రెనాల్ట్ ట్రైబర్ ధర దాదాపు రూ.5.76 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. ఇది బడ్జెట్ విభాగంలో అత్యంత సరసమైన 7-సీటర్‌గా నిలిచింది. దీని ఆటోమేటిక్ %ూమీ% వేరియంట్ దాదాపు రూ.8.39 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఈ ధర వద్ద 7 సీట్లు, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందడం మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ కంటే చాలా సరసమైనదిగా ఉంటుంది. బడ్జెట్‌లో విశాలమైన కుటుంబ కారు కోసం చూస్తున్న వారికి ఇది గొప్ప ఎంపిక.

ఇంజిన్, పనితీరు, మైలేజ్:

రెనాల్ట్ ట్రైబర్ 1.0-లీటర్, 3-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది దాదాపు 72 %ూ% పవర్, 96 %చీఎ% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ దాని మృదువైన డ్రైవింగ్‌కు ప్రసిద్ధి చెందింది. రోజువారీ నగర డ్రైవింగ్‌కు సరైనది. ఇది మాన్యువల్, ఏఎంటీ ఆటోమేటిక్ ఎంపికలలో లభిస్తుంది. ఇంధన ఆర్థిక వ్యవస్థ పరంగా ట్రైబర్ దాదాపు 17 నుండి 20 కిమీ/లీ వరకు అందిస్తుంది. ఇది ఈ విభాగంలో 7-సీట్ల కారుకు చాలా మంచిది. రెనాల్ట్ ట్రైబర్ 8-అంగుళాల టచ్‌స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, వెనుక %ూజ% వెంట్స్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు వంటి ముఖ్యమైన లక్షణాలను అందిస్తుంది. భద్రత పరంగా ఇది ఆరు ఎయిర్‌బ్యాగులు, %ూదీూ, జుదీణ%లను కలిగి ఉంది. ఇది మారుతి ఎర్టిగా, కియా కారెన్స్, మహీంద్రా బొలెరో నియో, మారుతి ఈకోలతో పోటీపడుతుంది. కానీ ధర పరంగా ట్రైబర్ ముందుంది. బడ్జెట్‌లో 7-సీట్ల ఆటోమేటిక్ కారు కోసం చూస్తున్న వారికి రెనాల్ట్ ట్రైబర్ ఒక గొప్ప కారు.

# జాన్వీ కపూర్ గత ఏడాదిలా
# మమా అనిపిస్తే సరిపోదు!



జాన్వీ కపూర్ కెరీర్ లో సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతుంది. ఇంకా చెప్పాలంటే డెబ్యూ ధడక్ తర్వాత చేసిన సినిమాలేవి ఆశించిన ఫలితాలు అందించలేదు. టాలీవుడ్ లో లాంచ్ అవ్వనంత కాలం అమ్మడి ఎంట్రీపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. కానీ దేవర తో లాంచ్ అయిన తర్వాత అందులో అమ్మడి పాత్రకు ప్రశంసలకు బధులు విమర్శలు ఎదుర్కొంది. దేవర కు డివైడ్ టాక్ రాగా, అందులో జాన్వీ పాత్ర విమర్శలకు గురైంది.జాన్వీ ఆరేళ్ల కెరీర్ లో ఏడెనిమిది సినిమాలే చేసింది. వాటిలో చెప్పుకోదగ్గవి ధడక్ .. ఆ తర్వాత దేవర మాత్రమే. దేవరతోపాటు గత ఏడాది మిస్టర్ అండ్ మిస్టర్స్ మహిఉలజ్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ రెండు కూడా ఆశించిన ఫలితాలివ్వలేదు. అంతకు ముందు ఏడాది...ఇంకా ముందుకెళ్లినా? జాన్వీ ఖాతాలో విజయాలు ఎక్కడా కనిపించలేదు. దీంతో జాన్వీ కపూర్ కి బాలీవుడ్ లో ఇప్పటికిప్పుడో సక్సెస్ అనివార్యమైంది.గతం తరహాలో ఇప్పుడు థియేటర్లోకి వచ్చి మమా అనిపిస్తే సరిపోదు. బ్లాక్ బస్టర్ పడాల్సిందే. ప్రస్తుతం జాన్వీ కపూర్ నటిస్తోన్న హిందీలో రెండు చిత్రాలు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ పరమ్ సుందరి చిత్రాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో ఆర్సీ 16లోనూ నటిస్తోంది. ఈ మూడు ఇదే ఏడాది ప్రేక్షకుల ముందు కొస్తున్నాయి. వాటిపై అంచనాల సంగతి పక్కన బెడితే జాన్వీ మాత్రం హిట్ కొట్టాల్సిందేనని టాక్ బలంగా మొదలైంది. ఈ సినిమాలు కూడా అటు ఇటూ అయితే? జాన్వీ సక్సెస్ రేస్ నుంచి పూర్తిగా తప్పుకోవాల్సిందేనని మాట అంతే బలంగా వినిపిస్తుంది.పటౌడీ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన సారా అలీఖాన్ ఇప్పటికే అదే ఫేజ్లో కొనసాగుతుంది. ఆరంభంలో దక్కిన గౌరవం..గుర్తింపు ఇప్పుడు దక్కడం లేదు. కారణం వరుస వైఫల్యాలు ఎదురవ్వడం అన్నది వర్ధమాన భామలంతా గుర్తించాలి. మరి ఈ విషయాల్ని జాన్వీ ఎంత వరకూ పరిగణలోకి తీసుకుంటుందో చూడాలి.

# నటవారసుడిలో
# ఎక్కడుంది లోపం?



సోమవారం టెస్ట్ లో ఘోరంగా విఫలమైన తర్వాత, జునైద్ ఖాన్ - ఖుషి కపూర్ ల లవ్‌యాపా , హిమేష్ రేషమ్మియా నటించిన బాదాస్ రవి కుమార్ రెండూ మంగళవారం కలెక్షన్లలో మరింత తగ్గుదలను చవిచూశాయి. రెండు సినిమాలు ఒకే రోజు అంటే ఫిబ్రవరి 7న విడుదలయ్యాయి. కానీ నాలుగు రోజులకే కలెక్షన్లు లేక చాప చుట్టేసాయని బాలీవుడ్ మీడియా కథనాలు ప్రచురించింది.అయితే లవ్ యాపా నటులు ఇప్పటికీ ప్రచారం కోసం తపిస్తున్నారు. తాజాగా ఇంటర్నెట్ లో ఫరా ఖాన్ - జునైద్ ఖాన్ ల వీడియో ఒకటి వైరల్ అవుతోంది. లవ్‌యాపా ప్రచారంలో భాగంగా జునైద్ తో కలిసి వెళ్లిన ఫరా తన ఇంటి పనిమనిషితో పరాచికం ఆడిన వీడియో కడుపుబ్బా నవ్వించింది. జునైద్ ని చూడగానే ఎవరు ఇది? అని సందేహించడం... ఆమిర్ కొడుకు చాలా పొట్టివాడు! అనే పరిహాసంతో కడుపుబ్బా నవ్విస్తుంది. వారి మధ్య సరదా పరిహాసం అందరినీ చిలౌట్ చేసింది. నిజానికి అమీర్ ఖాన్ పొట్టి. కాబట్టి అతడి వారసుడు కూడా పొట్టిగా ఉండాలని చాలా మంది భావిస్తారు. కానీ జునైద్ చాలా ఎత్తు. ఇక్కడ జునైద్ ఒడ్డూ పొడుగూ మ్యాటర్ కాదు. అతడు నటించిన రొమాంటిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాపైంది. అతడు ప్రజల్ని థియేటర్లకు రప్పించేంత పెద్ద స్టార్ కాలేకపోయాడు. అతడు ఆశించినది సాధించాలి అంటే చాలా దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.ఒక పెద్ద స్టార్ నటవారసుడు వస్తున్నాడు! అనే క్యూరియాసిటీ ప్రజల్లో లేకపోవడం కూడా జునైద్ కి పెద్ద మైనస్. అలాగే పెద్ద సూపర్ స్టార్ వారసుడు కాబట్టి జునైద్ ఎవరికీ అంతు చిక్కని వాడు కాదు. అతడు చాలా సాధా సీదా బోయ్ లా ఉన్నాడు. అందరితో కలిసిపోయే మనస్తత్వం అతడిని స్వీటెస్ట్ బోయ్ గా చూపిస్తోంది. అయితే ఇండస్ట్రీకి కావాల్సింది స్వీటెస్ట్ కాదు.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో దుమారం రేపే హాటెస్ట్ గయ్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బాలీవుడ్ లో అతడు హృతిక్ రోషన్, రణ్ వీర్ లతో పోటీపడటం అంత సులువు కాదు. కనీసం అతడు వైవిధ్యమైన సినిమాలతో ఇతరుల కంటే తాను ఎలా బెస్ట్ అనేది నిరూపించాల్సి ఉంటుంది. కంటెంట్ అతడిని కింగ్ గా మార్చగలదని కూడా విశ్లేషిస్తున్నారు. అమీర్ ఖాన్, ఫరాఖాన్ సహా చాలా మంది సెలబ్రిటీలు ప్రచారం చేసినా కానీ, లవ్ యాపా విజయం సాధించలేదు.

వంూడం రోజుల ముందు జరిగిన 'లైలా' సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ చేసిన '151 గొర్రెలు.. 11 గొర్రెలు' కామెంట్ సోషల్

మీడియాలో పెద్ద దుమారమే రేపింది. మూడు రోజుల ముందు జరిగిన 'లైలా' సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ చేసిన '151 గొర్రెలు.. 11 గొర్రెలు' కామెంట్ సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. పృథ్వీ ఎంత కవర్ చేసే ప్రయత్నం చేసినా.. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేయడంలో భాగమే అనడంలో సందేహం లేదు. అసలే ఓటమి బాధ నుంచి ఇంకా కోలుకోలేకపోతున్న వైసీపీ వారికి ఈ కామెంట్ మండేలా చేసింది. దీంతో సోషల్ మీడియా వేదికగా పృథ్వీని టార్గెట్ చేసే క్రమంలో 'లైలా' సినిమా మీద పడిపోయారు. 'బాయ్‌కాట్ లైలా' అంటూ హ్యాష్ ట్యాగ్ పెట్టి రెండు రోజులు ఆ సినిమాను డీగ్రేడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై హీరో విశ్వక్సేన్, నిర్మాత సాహు గారపాటి కలిసి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చినా.. విశ్వక్ సారీ కూడా చెప్పినా కూడా వైసీపీ ఫ్యాన్స్ తగ్గట్లేదు. వివరణలో లోపాలు వెతుకుతూ.. అలాగే విశ్వక్ మిడిల్ ఫింగర్ చూపిస్తున్న 'లైలా' పోస్టర్లను చూపిస్తూ అతణ్ని, సినిమాను మరింతగా టార్గెట్ చేస్తూనే ఉన్నారు. బాయ్‌కాట్ లైలా.. బాయ్‌కాట్ లైలా అంటూ ఊగిపోతున్నారు. సినిమా ఎలా ఆడుతుందో చూస్తాం అంటూ తొడగొడుతున్నారు. ఐతే బాలీవుడ్లో ఇలాంటి బాయ్‌కాట్ ఉద్యమాలు ఎలా శ్రుతి మించి.. వికటించాయో తెలిసిందే. మరీ ఎక్కువ టార్గెట్ చేయాలని చూస్తే ఏం జరుగుతుందో 'పఠాన్' లాంటి సినిమాలు రుజువు చేశాయి. జనాలకు ఈ బాయ్‌కాట్ స్లోగన్లు చిరాకు తెప్పించి, షారుఖ్ మీద సానుభూతి పెరిగి.. ఆ సినిమా అవ్వాల్సిన దాని కంటే పెద్ద హిట్ అయింది. దీంతో బాయ్‌కాట్ బ్యాచ్ నోళ్లు మూతపడ్డాయి. ఇప్పుడు 'లైలా' విషయంలో అలాగే జరిగినా ఆశ్చర్యం లేదు. సారీ చెప్పాక కూడా సినిమా చంపేస్తాం అంటూ వార్నింగ్‌లు ఇస్తే.. మిగతా వర్గాల నుంచి 'లైలా' మద్దతు లభించడం ఖాయం. అసలిక్కడ వైసీపీ బ్యాచ్.. 'లైలా'కు ఫ్రీ పబ్లిసిటీ ఇస్తోందనే చర్చ కూడా జరుగుతోంది. పెద్దగా హైప్ లేని ఈ సినిమా గురించి మూడు రోజులుగా సోషల్ మీడియాలో ఇంత చర్చ జరిగేలా చేసి, బజ్ పెరగడానికి కారణం వైసీపీ వాళ్లే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో కంటెంట్ ఉన్నట్లయితే సినిమా పెద్ద హిట్ అయి కూర్చున్నా ఆశ్చర్యం లేదు. అదే సమయంలో సినిమాలో విషయం లేకపోతే.. వైసీపీ వాళ్లు దాన్ని ప్రత్యేకంగా తొక్కడం అంటూ ఏమీ ఉండదు. అదే చతికిలపడుతుంది.





# లైలా'ను టార్గెట్
# చేయడం.. మంచికేనా?

# నా వ్యాఖ్యలను ఎవరూ
# తప్పుగా అనుకోవద్దు: అనసూయ



అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. జబర్దస్త్ షో ద్వారా అనసూయ బాగా పాపులరైన విషయం తెలిసిందే. ఆ షోలో తన యాంకరింగ్ తో పాటూ అందాలతో కూడా ఆకట్టుకుంది అనసూయ. ఓ వైపు యాంకర్ గా చేస్తూనే సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన అనసూయ రామ్ చరణ్ నటించిన రంగస్థలంలో రంగమ్మత్తగా నటించి మంచి గుర్తింపు అందుకుంది. ఆ సినిమా తర్వాత అనసూయ యాంకరింగ్ మానేసి పూర్తిగా సినిమాల వైపు మళ్లింది. రీసెంట్ గా వచ్చి సెన్సేషనల్ హిట్ గా నిలిచిన పుష్ప2లో కూడా అనసూయ నటించిన విషయం తెలిసిందే. సినిమాల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటుంది అనసూయ. అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. తాజాగా అనసూయ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. నేను నాకు ఎదురైన అనుభవాన్ని, నేను చూసిన సంఘటనలను మాత్రమే షేర్ చేసుకున్నాను తప్పించి ఎవరినీ బ్లేమ్ చేయలేదని, కేవలం అందరికీ అవగాహన రావాలనే అలా మాట్లాడానని, నేను అనని వాటిని అన్నట్టు ఎవరూ ప్రాజెక్ట్ చేయొద్దని అనసూయ పోస్ట్ చేసింది. అంతేకాదు, ఎవరేమనుకున్నా అవేమీ తన క్యారెక్టర్ ను డిసైడ్ చేయలేవని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని, తనను అర్థం చేసుకునే వారికి మాత్రమే తన ప్రేమను అందిస్తానని అనసూయ ట్వీట్ లో పేర్కొంది. దీంతో అనసూయ ఈ ట్వీట్ ఎవరిని ఉద్దేశించి వేసిందనేది ఆసక్తికరంగా మారింది. అయితే రీసెంట్ గా అనసూయ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూలో తన డ్రెస్సింగ్ గురించి, ఫ్యామిలీ గురించి, రిలేషన్‌షిప్ గురించి అనూ ఎన్నో చెప్పుకొచ్చింది. తన వ్యాఖ్యల వల్ల అందరూ అనసూయను నెట్టింట తెగ ట్రోల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అనసూయ ఆ ట్వీట్ చేసిందని అర్థమవుతుంది. ప్రస్తుతం అనసూయ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతుంది. అయినా ఇలా వివాదాల్లో నిలవడం అనసూయకు కొత్తేమీ కాదు.

# టీజర్.. తగలబెట్టేసేలా
# విజయ్ 'కింగ్‌డమ్'



ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్ట్స రానున్న అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్‌డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో 'అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో, యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్ %ఖ+ఛీ% తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది. విజువల్ ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉండటంతో పాటు, ఇందులోని పవర్‌ఫుల్ డైలాగ్స్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమా సీరియస్ టోన్‌ను పెంచేశాయి. తమిళంలో సూర్య, హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ముగ్గురు స్టార్ హీరోలు తమ గొంతుతో టీజర్‌కి స్పెషల్ ఎలివేషన్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ టీజర్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి. టీజర్ విడుదల అనంతరం, సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చింది. 2025 మే 30న కింగ్‌డమ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ ప్రకటన వచ్చినప్పటి నుంచి సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన చిత్రం కానుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com